నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 15-6-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 263 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ధి చేయాలి : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , జూన్ 14:అభివృద్ధి చెందిన ఖమ్మం నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసే దిశగా పని చేయాలని నూతనంగా ఎన్నికైన మేయర్ పునుకొల్లు నీరజ గారు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా గారికి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గారు సూచించారు. హైదరాబాద్‌లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో నూతన మేయర్, ఉప మేయర్‌లు మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.మంత్రి పువ్వాడ అజాయ్ కుమార్ ఆధ్వర్యంలో నగరం చాలా అభివృద్ధి చెందిందని, దానిని కొనసాగింపుగా మీ వంతు కృషి చేసి మరింత అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేయాలని కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, మున్సిపల్ కమిషనర్ అనురాగ్ జయంతి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మండిపోతున్న పెట్రోల్ ధరలు..

హైదరాబాద్ , జూన్ 14:దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతునే ఉన్నాయి. దేశవ్యాప్తంగా చాలా నగరాల్లో ఏడు ప్రధాన నగరాల్లో లీటర్ పెట్రోల్ ధర రూ.100 మార్క్‌ను దాటింది. తాజాగా హైదరాబాద్ లోను పెట్రోలు రేటు లీటరు వంద రూపాయలు దాటింది. తాజాగా పెరిగిన ధరలతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.100 మార్కెట్‌ను ధాటింది. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ.100.20కు చేరగా.. డీజిల్ లీటర్ రూ.95.14కు పెరిగింది. దాదాపు ఐదారు జిల్లాలు మినహా రాష్ట్రవ్యాప్తంగా మిగతా అన్ని ప్రాంతాల్లో లీటర్ పెట్రోల్ రూ.100 దాటింది.

గడిచిన 40 రోజులుగా చమురు కంపెనీలు ధరలు పెంచుతూ వస్తుండగా.. తాజాగా లీటర్ పెట్రోల్‌పై 29 పైసలు, డీజిల్‌పై 31 పైసలకు పెరిగింది. మరో వైపు డీజిల్ సైతం రూ.100 వైపు వేగంగా పరుగులు పెడుతున్నది. కొత్తగా పెంచిన ధరలతో దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.96.41, డీజిల్ రూ.87.28కు చేరింది. మే 4వ తేదీ నుంచి ఇప్పటి వరకు ఇంధన ధరలు 25వసార్లు పెరిగాయి. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరాయి. మరో వైపు రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌లో లీటర్ పెట్రోల్‌రూ.107, లీటర్ డీజిల్ రూ.100కుపైగా దాటింది.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి

నాగర్ కర్నూల్: ప్రగతి భవన్‌లో ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నాగర్ కర్నూల్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేయడం పట్ల మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈటల రాజేందర్‌పై మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ , జూన్ 14: మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై రాష్ట్ర మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీజేపీలో చేరిన ఈటలకు కేసీఆర్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. ప్రత్యేక ఎజెండాతోనే ఈటల రాజేందర్ బీజేపీలో చేరారు. బీజేపీతో పాటు రాజేందర్ కూడా మునిగిపోవడం ఖాయం. రాజకీయాల్లో విబేధాలు రావడం సహజమన్నారు. ఈటల మునిగిపోయే పడవ ఎక్కుతున్నారు. నియోజకవర్గ ప్రజలను ఈటల మోసం చేశాడు. బీసీలకు బీజేపీ చేసిందేమిటని ఈటల పలుసార్లు ప్రశ్నించారు.టీఆర్ఎస్ కంటే బీజేపీలో ఏం మంచి చూసి చేరాడో ఈటలకే తెలియాలి. ఈటల చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదు. ఆరోపణలపై విచారణ పూర్తయ్యే వరకు ఈటల టీఆర్ఎస్‌లో ఉండాల్సింది. టీఆర్ఎస్‌ను ఎవరైనా వీడిపోతే వారికే నష్టం. గుంపును వదిలి అడవిలోకి పోతే.. మృగాల పాలవుతారు. అభివృద్ధి, సంక్షేమం లో తెలంగాణ దూసుకుపోతోంది. ఏ రాష్ట్రం కూడా తెలంగాణతో పోటీ పడే పరిస్థితి లేదు అని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

బెంగాల్ లో జులై 1 వరకూ లాక్‌డౌన్ పొడిగింపు

కోల్ కతా,జూన్ 14:: కరోనా కట్టడికి పశ్చిమ బెంగాల్ లో విధించిన లాక్‌డౌన్ ను జులై 1 వరకూ పొడిగించినట్టు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సోమవారం ప్రకటించారు. వైరస్ వ్యాప్తిని అడ్డకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె తెలిపారు. ఇక లాక్‌డౌన్ నియంత్రణలకు రాష్ట్ర ప్రభుత్వం కొంత మేర సడలింపులు ఇచ్చింది. తాజా ఉత్తర్వుల ప్రకారం బెంగాల్ లో ప్రభుత్వ కార్యాలయాలను 25 శాతం సిబ్బందితో తెరిచేందుకు అనుమతించారు.ప్రైవేట్ కార్యాలయాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ 25 శాతం సిబ్బందితో పనిచేసే వెసులుబాటు కల్పించారు. షాపింగ్ మాల్స్, కాంప్లెక్స్ లను 50 శాతం సిబ్బందితో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓపెన్ చేసేందుకు అనుమతించారు. ప్రేక్షకులు లేకుండా క్రీడా కార్యకలాపాలకు వెసులుబాటు కల్పించారు. విద్యాసంస్థల మూసివేత కొనసాగుతుండగా అత్యవసర సేవలు మినహా లాక్‌డౌన్ సమయంలో ప్రైవేట్ వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

బీజేపీలో చేరిన ఈటల..

హైదరాబాద్ , జూన్ 14:మాజీ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇన్ ఛార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో ఈటల కాషాయ కండువా కప్పుకున్నారు. కొద్ది రోజులు క్రితం ఈటల ఢిల్లీ వచ్చినప్పుడు నడ్డా సహా పలువురు నేతలను ఈటల కలిశారు. జూన్ 14న నడ్డా సమక్షంలో బీజేపీలో చేరుతానని అప్పుడే ఈటల ప్రకటించారు. మంచి ముహూర్తం కోసం వేయిట్ చేశారు. సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లికి వెళ్లిన ఈటల తొలుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు. అనంతరం కేంద్ర మంత్రులు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కిషన్ రెడ్డి సమక్షంలో కాషాయ కండువ కప్పుకున్నారు.

భూ కబ్జా ఆరోపణలపై మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయిన తరువాత ఈటల వ్యవహారం రోజుకో మలుపు తిరిగింది. ఈటల సొంతంగా పార్టీ పెడతారని.. లేదంటే బీజేపీలో చేరతారనే ఊహాగానాలు వినిపించాయి. అయితే, ఈటల తన సన్నిహితులతో భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. అందరి అభిప్రాయాలు తెలుసుకుని.. రాజకీయ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈటల బీజేపీ గూటికి చేరారు. ఈ క్రమంలోనే ఆయన ఎమ్మెల్యే పదవికి, టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తనపై కావాలనే కక్ష కట్టి కేసీఆర్ పార్టీ నుంచి బయటకు పంపారని ఈటల ఆరోపించారు.

రెండు రోజుల క్రితం ఈటల రాజేందర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దానిని వెంటనే స్పీకర్ పోచారం ఆమోదించారు.

దీంతో త్వరలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నికల జరగనుంది. ఈసారి బీజేపీ అభ్యర్థిగా ఈటల బరిలో దిగబోతున్నారు. గత ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ నడిచింది. బీజేపీకి నోటా కంటే తక్కువగా ఓట్లు వచ్చాయి.

అయితే, ఈ సారి బీజేపీ అభ్యర్థిగా ఈటల రంగంలో దిగబోతున్నారు. గతంలో గులాబీ ఫోటోతో ఆరు సార్లు ఎమ్మెల్యే గెలిచిన ఈటల.. ఈసారి కాషాయ బొమ్మపై బరిలో దిగి విజయం సాధిస్తారా? అన్నది ఉత్కంఠగా మారింది.

మరోవైపు టీఆర్ఎస్ పార్టీ ఇంకా తమ అభ్యర్థిని ఫిక్స్ చేయలేదు. ఇప్పటికే సీఎం కేసీఆర్ ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నేతలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి హుజురాబాద్ ఉప ఎన్నికలపై చర్చించినట్లు సమాచారం. ఇదే విషయంపై మరోసారి చర్చించి.. అభ్యర్థిని ఖరారు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, కాంగ్రెస్ పార్టీ తరుపున కౌశిక్ రెడ్డి బరిలో దిగే ఛాన్స్ ఉంది. అయితే, ఆయన ఇటీవల మంత్రి కేటీఆర్ తో రహస్యంగా భేటీ కావడం రాజకీయంగా సంచలనమైంది. కౌశిక్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందా ? లేదా అన్నది కూడా సస్పెన్స్ గా మారింది

రాజ్యాంగాన్ని గౌరవించడం నేర్చుకోవాలి: అశోక్ గజపతి రాజు..

హైదరాబాద్ , జూన్ 14:మాన్సాస్ ట్రస్టు, సింహాచలం దేవాలయ ట్రస్టు బోర్డు చైర్మన్ గా తన పునర్నియామకంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల అశోక్ గజపతిరాజు స్పందించారు. దేశంలో చట్టాలున్నాయని మరోసారి రుజువైందని అన్నారు. తాను ట్రస్టు చైర్మన్ గా వ్యవహరించిన సమయంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేశారని, అక్రమాలు నిజంగానే జరిగుంటే ఇప్పటివరకు ఎందుకు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. తనపై కక్షతో మాన్సాస్ ట్రస్టు ఉద్యోగులను పలు ఇబ్బందులకు గురిచేశారని, ఈ క్రమంలోనే మాన్సాస్ ట్రస్టు కార్యాలయాన్ని మరోచోటికి తరలించారని వెల్లడించారు. ఆఖరికి మూగజీవాలను కూడా హింసించారని, రాక్షసులు కూడా ఇలా చేసివుండరని ఆయన వ్యాఖ్యానించారు. ఇకనైనా చట్టాలను, రాజ్యాంగాన్ని గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. తీర్పు ఉత్తర్వులు అందాక మిగతా వివరాలు అందిస్తానని తెలిపారు.

నియోగి ఇక లేరు...



ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు, కవి, పూర్వ పాత్రికేయులు, ఆంధ్రప్రభ సాహితీ గవాక్షం పేజీ పూర్వ సంపాదకుడు నియోగి (ముళ్లపాటి వెంకట రమణ) అనారోగ్యంతో నేటి ఉదయం 5 గంటలకు హైదరాబాద్ లోని వారి నివాసంలో మరణించారు.. ప్రముఖ వాయిలిన్ విద్వాంసులు ముళ్లపాటి కామేశ్వరరావు గారి కుమారుడు రమణ సృజన సాహితీ సమాఖ్య క్రియాశీల సభ్యునిగా ఉన్నారు. వీరి 'సృజన' రచనలు ' ఆర్తి ' "వల్లడి', 'నెగళ్ళులి'. తెలంగాణ సాధనకై ఉమ్మడి రాష్ట్రస్థాయి కవితా సంకలనం "సృజన" " కొలిమి"కి సంపాదకులు నియోగే.. 2014 ఖమ్మం – కదనభేరి సభలో ఉద్యమ నాయకులు కె. సి. ఆర్. ఆవిష్కరించారు.. నియోగి పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం ఉత్తమ సాహితీ విమర్శక పురస్కారంతో పాటు, అనేక రాష్ట్రస్థాయి అవార్డులు అందుకొన్నారు. 2021 సంవత్సర ' సృజన ' జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకొన్నారు. ఇటీవల కె.వి. రాఘవాచార్య పండిత పురస్కారం–2021కిగాను 25వేల నగదుతో డా॥కె.వి. రమణాచారి ఘనంగా సత్కరించారు. ఢిల్లీ సాహితీ పీఠం వారి పురస్కారాన్ని అందుకోవాల్సి ఉండగా అనారోగ్యంతో మరణించడం బాధాకరం.. ఎందరో యువ కవులను, కళాకారులను వెలుగులోకి తీసుకువచ్చిన నియోగి మృతికి చలపాక ప్రకాశ్, రమణ వెలమకన్ని, డా॥ కేతవరపు రాజ్యశ్రీ, సయ్యద్ నశీర్ అహ్మద్, డా॥ దామెర రాములు, డా॥ రాధేయ, సురారం శంకర్, సోమేపల్లి వెంకట సుబ్బయ్య, దాస్యం సేనాధిపతి, పాతూరి అన్నపూర్ణ, కుసుమకుమారి, గుంటి గోపి, పులివర్తి కృష్ణమూర్తి, కృష్ణవేణి, ఆశారాజు తదితరులు నివాళులు తెలిపారు.

రాష్ట్రంలో కరోనా కేసులు భారీగా తగ్గుముఖం : డీహెచ్ శ్రీనివాస్ రావు

హైదరాబాద్ , జూన్ 14: తెలంగాణలో కరోనా కేసులు భారీగా తగ్గాయని రాష్ట్ర వైద్యారోగ్య సంచాలకులు శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం డీహెచ్ శ్రీనివాస్ రావు మీడియా ద్వారా మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. లాక్‌డౌన్ ప్రారంభంలో 90 శాతమున్న రికవరీ రేటు ప్రస్తుతం 96 శాతానికి పెరిగిందన్నారు. ఈ వారంలో పాజిటివిటీ రేటు 1.40 శాతంగా ఉందన్నారు. ఫీవర్ సర్వే, కొవిడ్ ఓపీ వల్ల కరోనాను నియంత్రించగలిగినట్లు తెలిపారు.

16.74 లక్షల మంది హైరిస్క్ గ్రూపు వారికి వ్యాక్సిన్ వేసినట్లు వెల్లడించారు. ప్రతిరోజు 2 లక్షల మందికి తగ్గకుండా వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ నిర్వహణలో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

కరోనా చికిత్స విషయంలో ఇప్పటి వరకు 350 ఫిర్యాదులు అందగా ఆయా ఆస్పత్రులపై చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మలేరియా నివారణలో ముందున్నామన్నారు. 2025 కల్లా మలేరియా రహిత రాష్ట్రంగా తెలంగాణ అవతరించనుందన్నారు. మంత్రి కేటీఆర్ పిలుపుతో ఫ్రై డే.. డ్రై డేగా నిర్వహిస్తున్నట్లు డీహెచ్ తెలిపారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షల రద్దుపై జీవో జారీ

హైదరాబాద్ , జూన్ 14: ఇంటర్ సెకండియర్ పరీక్షల రద్దుపై ప్రభుత్వం జీవోను జారీ చేసింది. ఫలితాల వెల్లడికి అనుసరించే విధానం రూపొందించాలని ఇంటర్ బోర్డుకు ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులను ప్రమోట్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించింది. కరోనా వ్యాప్తి దృష్ట్యా ఇంటర్ సెకండియర్ పరీక్షలను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.

త్వరలో బీజేపీలో భారీ చేరికలు: ఈటల

హైదరాబాద్ , జూన్ 14:దక్షిణ భారత దేశంలో తెలంగాణలో బీజేపీని విస్తరించేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నానికి పూర్తి సహకారం అందిస్తామని మాజీ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. సోమవారం ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఈటల బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ లోకి స్వాగతం పలికి పార్టీలో చేర్చుకున్న నాయకులందరికీ ఈటల రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు. విశ్వాసాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ ప్రజల కోసం పని చేస్తానని ఈటల రాజేందర్ తెలిపారు. తెలంగాణలో బీజేపీని అన్ని గ్రామాలకు తీసుకొని వెళ్ళడానికి శ్రమిస్తానని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న కాలంలో అన్ని జిల్లాల నుంచి బిజెపిలోకి చేరికలు కొనసాగుతాయని ఈటల స్పష్టం చేశారు.

కల్యాణలక్ష్మిని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ : మంత్రి గంగుల

కరీంనగర్ జూన్ 14(నేటినిజం ప్రతినిధి): పేద కుటుంబాలు తమ కుమార్తెలకు వివాహం చేసుకోవడంలో సాయం చేసేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో 260 మంది లబ్ధిదారులకు మంత్రి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్వాతంత్రానంతరం దేశం చాలా మంది ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులను చూసింది. కానీ ఏ ఒక్కరూ కూడా పేద కుటుంబాలలోని అమ్మాయిల వివాహానికి సహాయం చేయాలని అనుకోలేదు. ముఖ్యమంత్రి

కె. చంద్రశేఖర్ రావు మాత్రమే ఇటువంటి ఆలోచన చేసి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

అమ్మాయిల పెండ్లి చేసేందుకు పేద తల్లిదండ్రులు తమకున్న కొద్దిపాటి ఇండ్లను, జాగలను తనఖా పెట్టేవారు. కల్యాణలక్ష్మి పథకం ప్రవేశంతో పరిస్థితి మారిపోయిందన్నారు. తెలంగాణలో బలహీన, అణగారిన వర్గాల జీవన పరిస్థితులను మెరుగుపరిచేందుకు కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. ముఖ్యమంత్రి అయిన తరువాత సీఎం కేసీఆర్ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కొవిడ్ మహమ్మారి కారణంగా ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లతో పాటు ఇతర సంక్షేమ పథకాలు ఎటువంటి విరామం లేకుండా కొనసాగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

మహారాష్ట్రకు చెందిన రైతు కుటుంబానికి రైతు బీమా చెక్కు

ఆదిలాబాద్, జూన్ 14:: మహారాష్ట్రకు చెందిన రైతు సదాశివకు నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పరిధిలో పార్సీలో రెండు ఎకరాల భూమి ఉంది. అనారోగ్యంతో ఇటీవల సదాశివ మరణించగా రైతు బీమా పథకంలో భాగంగా రూ.5 లక్షలు సదాశివకుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. సోమవారం ముధోల్? ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నామిని సదాశివ భార్య పద్మకు రూ.5లక్షల చెక్కును అందజేశారు.

చరిత్రలో నేటినిజం

విశాలాక్షి
సాహిత్య మాస పత్రిక
శ్రీ ఆళ్ల దశరథరామిరెడ్డి
స్మారక కథల పోటీ

విశాలాక్షి సాహిత్యమాస పత్రిక సంక్రాంతి కథల పోటీ నిర్వహించిన విజయానందంలో ఇప్పుడు శ్రీ ఆళ్ల దశరథరామిరెడ్డి స్మారక కథల పోటీతో మరోసారి కథా రచయిత (త్రు)లకు చేరువవుతుంది. సంక్రాంతి కథల ప్రత్యేక సంపుటి లానే మరో కథల సంపుటిని ప్రత్యేకంగా తీసుకు వచ్చే ప్రయత్నంలో ఉన్నాము. మీరంతా బహుమతులతో, మంచి తెలుగు కథలతో ప్రత్యేక సంపుటిని తెలుగు కథా సాహిత్యంలో చిరస్థాయిగా నిలిపేలా భాగస్వాములయ్యేందుకు కొత్త కలంతో, సిరా బలంతో ముందుకు రావాలని మీ అందరికీ స్వాగతం పలుకుతున్నాము.

బహుమతుల వివరాలు

వేసవి కథల సంపుటి కోసం 15 కథలు ఎంపిక జరుగుతుంది. ఒక్కో కథకు రూ. 3000/- సమాన బహుమతి ఉంటుంది.	15 కథలు ఒక్కో కథకు రూ. 3000/- సమాన బహుమతి మొత్తం రూ. 45,000/-

ఎంపికైన మరికొన్ని కథలు - విశాలాక్షి మాసపత్రికలో సాధారణ ప్రచురణ జరుగుతుంది

- స్వచ్ఛమైన తెలుగు కథ. కొత్త కథ అయి ఉండాలి
- తిరిగొచ్చిన కథలు, జెరాక్స్ ప్రతులు వద్దు
- ఏదైనా సామాజిక అంశం.
- A4లో 5 పేజీలు మించకుండా యూనికోడ్‌లో మెయిల్‌కు పంపాలి.
- కథ మీద రచయిత పేరు లేకుండా ప్రత్యేకంగా హామీ పత్రంలో రాయాలి.
- ఎంపిక కాని కథలు తిరిగి పంపరనే విషయాలు ప్రత్యేకంగా చెప్పటం లేదు.

కథలు పంపవలసిన మెయిల్ :
e-mail : visalakshi.poteelu@gmail.com

Address :
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 9440529785

గడువు : 15-7-2021

ఎన్ఐసి ఇమెయిల్ వ్యవస్థలో సైబర్ ఉల్లంఘనలేవీ జరగలేదని స్పష్టం చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, జూన్ 14:ఎయిర్ ఇండియా, బిగ్ బాస్కెట్, డోమినోస్ వంటి సంస్థలలో డాటా ఉల్లంఘనల ప్రభావంపై మీడియా కథనం ఒకటి ఈ ఉల్లంఘనలు హ్యాకర్లకు ఇమెయిల్ అకౌంట్లను, ఎన్ ఐసి ఇమెయిళ్ళ పాస్‌వర్డ్‌లను బహిర్గతం చేశాయని పేర్కొంది.

ఈ నేపథ్యంలో నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) నిర్వహించే భారత ప్రభుత్వ ఇమెయిల్ వ్యవస్థలో ఎటువంటి సైబర్ ఉల్లంఘన జరగలేదనే విషయాన్ని మొదటగా స్పష్టం చేయడం ముఖయం. ఇమెయిల్ వ్యవస్థ పూర్తి సురక్షితం, భద్రం.

రెండవది, ఈ పోర్టళ్ళపై తమ ప్రభుత్వ ఇమెయిల్ అడ్రెస్ ఉపయోగించి నమోదు చేసుకుని, ప్రభుత్వ ఇమెయిల్ అకౌంట్‌కు ఉపయోగించే పాస్‌వర్డ్ నే ఉపయోగిస్తే తప్ప బాహ్య పోర్టళ్ళ సైబర్ భద్రత ఉల్లంఘన అనేది ప్రభుత్వ ఇమెయిల్ సేవలను ప్రభావితం చేయదు.

ఎన్ఐసి ఇమెయిల్ వ్యవస్థ రెండు కారకాల ప్రామాణీకరణ, 90 రోజుల్లో పాస్ వర్డ్ మార్పు వంటి పలు భద్రతా చర్యలను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా, ఎన్ఐసి ఇమెయిల్‌కు పాస్ వర్డ్ మార్పుకు మొబైల్ ఒటిపి అవసరం. ఒకవేళ మొబైల్ ఒటిపి తప్పయితే, పాస్‌వర్డ్ మార్పు సాధ్యం కాదు. ఎన్ఐసి ఇమెయిల్‌ను ఉపయోగించే చేసే ఫిషింగ్ ప్రయత్నాన్ని దేనినైనా ఎన్ఐసి నివారించగలదు. క్రమం తప్పకుండా ఎన్ఐసి యూజర్ల చైతన్యం కోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ, సంభావ్య ప్రమాదాలు, రక్షణ ప్రోటోకాళ్ళ గురించి తాజా పరుస్తుంటుంది.

సంగమేశ్వర ఎత్తిపోతల సర్వే పనులను 70 రోజుల్లో పూర్తి చేస్తాం - మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి, జూన్ 14 (నేటినిజం ప్రతినిధి): దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ గా తెలంగాణ రాష్ట్రం మారిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామ శివారులో సంగమేశ్వర ఎత్తిపోతల పథకం సర్వే పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తూ అన్ని విధాల రైతు సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. జిల్లా మొత్తం సస్యశ్యామలం చేయడానికి సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. కాళేశ్వరం నీళ్లను సింగూర్ కు తేవాలని, సింగూర్ ద్వారా సంగారెడ్డి జిల్లా ను సస్యశ్యామలం చేయాలన్నదే సీఎం గారి లక్ష్యమన్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా సంగారెడ్డి, ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందన్నారు. బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణఖేడ్ నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామన్నారు. ఈ రెండు ఎత్తిపోతల పథకాల సర్వే పనుల కొరకు ప్రభుత్వం రూ 27 కోట్లు కేటాయించిందని మంత్రి పేర్కొన్నారు. ఒకప్పుడు ఉమ్మడి మెదక్ జిల్లా కరువు జిల్లాగా ఉండేదని, తాగు సాగు నీరు లేక ప్రజలు రైతులు చాలా కష్టాలు పడ్డారన్నారు. ముఖ్యమంత్రికి జిల్లాపై, ఈ ప్రాంత పరిస్థితుల పై పూర్తి అవగాహన ఉందన్నారు. సంగమేశ్వర ప్రాజెక్టు ద్వారా 11 మండలాల్లోని 230 గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు.

60/ 70 రోజుల లోపు డిపి ఆర్ తయారు చేయాలని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ కు సూచించారు. 70 రోజుల్లోపు సర్వే పనులు పూర్తిచేసి నిధులు మంజూరు చేసి ముఖ్యమంత్రి గారితో శంకుస్థాపన చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. కాళేశ్వరం నీటిని నారాయణఖేడ్ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు చివరి గ్రామం వరకు అందిస్తామన్నారు.

ఈ నెల 15 నుండి రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ అవుతాయన్నారు. కరోనా వచ్చి ప్రభుత్వ ఆదాయం తగ్గినా రైతు ప్రయోజనాలను యధావిధిగా కొనసాగిస్తున్నామన్నారు. రైతు కోసం రైతు బీమా ఇచ్చిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే లేదన్నారు. రాష్ట్రంలో కోటి 25 లక్షల ఎకరాలు మాగాణి గా మార్చాలన్నదే తెలంగాణ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒక్క యాసంగి లోనే 90 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో వానాకాలం యాసంగి కలిపి సుమారు 2.20 కోట్ల క్వింటాళ్ల ధాన్యం పండిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్, శాసన మండలి ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, , శాసనసభ్యులు క్రాంతి కిరణ్, మాణిక్ రావు, గూడెం మహిపాల్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు చింత ప్రభాకర్, మాజీ ఎంఎల్ సి ఫరూరుద్దీన్, చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఆయా మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మకుటాయమానం యాదాద్రి దేవాలయం



యాదాద్రి భువనగిరి, జూన్ 14:: యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయం రాష్ట్రానికి మకుటాయమానంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం యాదాద్రి పునర్నిర్మాణ కట్టడాలను పరిశీలించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల లోని భక్తుల కోసం యాదాద్రి ఆలయాన్ని సీఎం కేసీఆర్ అద్భుతంగా పునః నిర్మిస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కృషితో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి ఆలయ పునః నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

రాష్ట్రం కరోనా ఫ్రీ రాష్ట్రంగా ఉండే విధంగా చూడాలని స్వామిని ప్రార్థించానని ఆయన తెలిపారు. అంతకు ముందు ఆలయ అధికారులు, పురోహితులు మంత్రి దయాకర్ రావుకు స్వాగతం పలికారు.

జి7 సమిట్‌లో భాగం గా రెండో రోజున రెండు సమావేశాలలో పాలుపంచుకొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 14:జి7 సమిట్ తాలూకు అవుట్ రీచ్ సెషన్స్ లో రెండో రోజు న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రెండు సమావేశాల లో పాల్గొన్నారు. ఆ రెండు సమావేశాలు 'బిల్డింగ్ బ్యాక్ టుగెదర్–ఓపెన్ సొసైటీస్ ఎండ్ ఇకానమిస్', (సంయుక్త పునర్ నిర్మాణం– బహిరంగ సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ లు) 'బిల్డింగ్ బ్యాక్ గ్రీనర్: క్లైమేట్ ఎండ్ నేచర్' (సంయుక్త హరిత పునర్ నిర్మాణం– జలవాయు పరివర్తన మరియు ప్రకృతి) అనే పేరుల తో సాగాయి.ఓపెన్ సొసైటీస్ (బహిరంగ సమాజాలు) సదస్సు లో ప్రధాన వక్త గా ప్రసంగించవలసిందిగా ఆహ్వానం అందుకొన్న ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, స్వతంత్రత అనేవి భారతదేశం నాగరికత తాలూకు లక్షణాలు గా ఉన్నదీ గుర్తు చేశారు. బహిరంగ సమాజాలు దుష్ప్రచారానికి, సైబర్ దాడుల కు గురి అయ్యే ప్రమాదం ఉందంటూ అగ్ర నేత లు వెలిబుచ్చిన ఆందోళన తో ఆయన ఏకీభవించారు. సైబర్ స్పేస్ ను ప్రజాస్వామిక విలువల ను నష్టపరచడానికి కాకుండా మరింత ముందుకు నడిపించే సాధనం గా ఉండేటట్టు చూడవలసిన అవసరం ఎంతయినా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యేతర, అసమాన స్వభావం కలిగిన ప్రపంచ పాలన సంస్థల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, బహుస్థాయిల ప్రణాళిక లో సంస్కరణలే బహిరంగ సమాజాల అస్తిత్వాన్ని ఖాయంగా ఉంచేందుకు బాధ్యత వహించగలవన్నారు. సమావేశం ముగింపు సందర్భం లో 'బహిరంగ సమాజాల ప్రకటన' ను నేత లు ఆమోదించారు.

జలవాయు పరివర్తన పై సమావేశం లో, ప్రధాన మంత్రి వేరు వేరు యూనిట్ ల రూపం లో పాటుపడే దేశాలు భూగ్రహం లో వాతావరణాన్ని, జీవ వైవిధ్యాన్ని, భూమి ని ఆవరించి ఉన్నటువంటి సాగరాలను కాపాడజాలవు అని స్పష్టం చేస్తూ జలవాయు పరివర్తన విషయం లో సామూహిక కార్యాచరణ ను చేపట్టాలని పిలుపు ను ఇచ్చారు. జలవాయు పరివర్తన కు వ్యతిరేకంగా భారతదేశం అవలంబిస్తున్న దృఢమైన వచనబద్ధత ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, భారతీయ రైల్వేలు 2030 వ సంవత్సరానికల్లా నికరం గా సున్నా స్థాయి ఉద్గారాల దిశ గా సాగాలి అనే లక్ష్యాన్ని పెట్టుకొన్నట్లు తెలిపారు. పారిస్ ఒప్పందం లోని తీర్మానాల ను ఆచరణ లోకి తీసుకు వచ్చే దిశ లో పురోగమిస్తున్నది జి–20 సభ్యత్వదేశాల లో ఒక్క భారతదేశం మాత్రమే అని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం మొదలుపెట్టినటువంటి రెండు ప్రపంచ స్థాయి కార్యక్రమాలు.. ఒకటోది కోఎలిశన్ ఫార్ డిజాస్టర్ రిజిలియంట్ ఇన్ ఫ్రస్ట్రక్చర్ (సిడిఆర్ఐ), రెండోది ఇంటర్ నేశనల్ సోలర్ అలయన్స్ (ఐఎన్ఎ).. అంతకంతకు ప్రభావవంతం గా నిరూపితం అవుతున్నాయన్న విషయాన్ని గమనించాలి అని కూడా ఆయన అన్నారు. మెరుగైన జలవాయు సంబంధి ధన సహాయం అందవలసింది అభివృద్ధి చెందుతున్న దేశాల కే అని ప్రధాన మంత్రి నొక్కి చెప్తూ, జలవాయు పరివర్తన దిశ లో ఒక సంపూర్ణమైనటువంటి వైఖరి ని అనుసరించాలని పిలుపు ఇచ్చారు. ఆ కోవ కు చెందిన విధానం సమస్య ను తగ్గించవలసిన అన్ని కోణాల ను స్పర్శించేది గాను, ప్రయోజనకారి కార్యక్రమాల ను అమలుపరచేది గాను, సాంకేతిక విజ్ఞానం బదిలీ, జలవాయు సంబంధి రుణ సహాయం, సమదృష్టి, జలవాయు సంబంధి న్యాయం, జీవనశైలి లో మార్పు వంటి ముఖ్య అంశాల తో కూడి ఉండాలి అన్నారు.

ప్రపంచ దేశాల మధ్య సంఘటితత్వం, ఐకమత్యం అవసరం.. అది కూడాను మరీ ముఖ్యం గా బహిరంగ సమాజాల మధ్య మరియు ఆర్థిక వ్యవస్థల లో ఆరోగ్యం, జలవాయు పరివర్తన, ఇకనామిక్ రికవరి ల వంటి సవాళ్ల కు ఎదురొడ్డి నిలవడం లో సంఘటితత్వం, ఐకమత్యం ఏర్పడాలి.. అంటూ ప్రధాన మంత్రి ఇచ్చిన సందేశాన్ని శిఖర సమ్మేళనం లో నేత లు స్వాగతించారు.

ఐడెక్స్- డిఐఓ ద్వారా రక్షణ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేందుకు రూ.498.8 కోట్ల బడ్జెట్ కు ఆమోదముద్ర

న్యూఢిల్లీ, జూన్ 14:వచ్చే 5 ఏళ్ళల్లో ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్సె ఎక్సలెన్స్ (ఐడెక్స్) – డిఫెన్సె ఇన్నోవేషన్ ఆర్గనైజేషన్ (డిఐఓ) కి రూ.498.8 కోట్ల బడ్జెట్ సహాయానికి రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ ఆమోదించారు. దేశంలోని రక్షణ మరియు ఏరోస్పేస్ రంగంలో స్వావలంబన, స్వదేశీకరణ ప్రాథమిక లక్ష్యంగా ఐడెక్స్– డిఐఓ ఉంటుంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 'ఆత్మనిర్భర భారత్' సంకల్పానికి ప్రతిరూపంగా ఇది ఆవిష్కృతమవుతుంది.

రక్షణ ఉత్పత్తి విభాగం (డిడిపి) ఐడెక్స్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం మరియు డిఎస్ఓను స్థాపించడం వెనుక ఉద్దేశం... ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లు, వ్యక్తిగత ఆవిష్కర్తలు, ఆర్‌అండ్‌డితో సహా పరిశ్రమలను భాగస్వామ్యం చేయడం. తద్వారా రక్షణ, ఏరోస్పేస్‌లో ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి తగు పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. అలాగే పరిశోధన, అభివృద్ధి సంస్థలు, భారత రక్షణ, ఏరోస్పేస్ అవసరాలకు మంచి సామర్థ్యాన్ని కలిగి ఉన్న ఆర్ అండ్ డి అభివృద్ధిని నిర్వహించడానికి వారికి గ్రాంట్లు / నిధులు, ఇతర సహాయాన్ని అందిస్తాయి.

రాబోయే ఐదేళ్ళకు రూ. 498.8 కోట్ల బడ్జెట్ మద్దతుతో ఈ పథకం, డిఓఓ చట్రం లో దాదాపు 300 స్టార్టప్‌లు / ఎంఎస్ఎంఇలు / వ్యక్తిగత ఆవిష్కర్తలు, 20 భాగస్వామి ఇంక్యుబేటర్లకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యం. ఇది రక్షణ అవసరాల గురించి భారతీయ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలో పెరిగిన అవగాహనకు తోడ్పడుతుంది.

డిఐఓ, తన బృందంతో, భారత రక్షణ ఉత్పత్తి పరిశ్రమతో పరస్పర సంప్రదింపులు చేసుకోడానికి ఆవిష్కర్తల కోసం ఛానెల్‌లను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. ఈ గ్రూపు దీర్ఘకాలిక ప్రభావం చూపేలా ఒక ప్రభావవంతమైన విధానాన్ని నెలకొల్పాలి. భారతీయ సైన్యం ఆవిష్కర్తల ప్రయత్నాలను నమోదు చేయాలి.

భారతీయ రక్షణ మరియు ఏరోస్పేస్ రంగానికి తక్కువ, కాలక్రమంలో వారి అవసరాలను తీర్చడానికి కొత్త, స్వదేశీ మరియు వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగంగా అభివృద్ధి చేయడం ఈ పథకం లక్ష్యంగా ఉంది; రక్షణ మరియు ఏరోస్పేస్ కోసం సహ–ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వినూత్న స్టార్టప్‌లతో కలిసి తగు పరిస్థితులు నెలకొల్పడం; రక్షణ మరియు ఏరోస్పేస్ రంగంలో సాంకేతిక సహ–ఆవిష్కరణల, సంస్కృతిని శక్తివంతం చేసి స్టార్టప్‌లలో ఆవిష్కరణను పెంచుతుంది.

భాగస్వామి ఇంక్యుబేటర్స్ (పిఐలు) రూపంలో ఐడెక్స్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి, నిర్వహించడానికి డిడిపి డిఓఓకు నిధులను విడుదల చేస్తుంది; రక్షణ మరియు ఏరోస్పేస్ అవసరాలకు సంబంధించి సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం పిఐలతో ఎంఎస్ఎంఈల ఆవిష్కర్తలు / స్టార్ట్–అప్స్ / టెక్నాలజీ సెంటర్లతో కమ్యూనికేట్ చేయడం; సంభావ్య సాంకేతికతలు, ఎంటిటీలను షార్ట్‌లిస్ట్ చేయడానికి వివిధ సవాళ్లు / హ్యాక్‌థాన్‌లను నిర్వహించడం మరియు ఆవిష్కరణలు / స్టార్టప్‌లు అభివృద్ధి చేసిన సాంకేతికతలు మరియు ఉత్పత్తులను వాటి ప్రయోజనం మరియు రక్షణ మరియు ఏరోస్పేస్ వ్యవస్థపై ప్రభావం పరంగా అంచనా వేయడం. ఇతర కార్యకలాపాలలో ప్రయోజనం కోసం అంకితమైన ఆవిష్కరణ నిధులను ఉపయోగించి పైలట్‌లను ప్రారంభించడం, నిధులు ఇవ్వడం; ఇలా డిడిపీ విడుదల చేసే నిధులు వినియోగిస్తారు.

దేశ సేవలో భాగమై 30 వేల మెట్రిక్ టన్నుల ఆక్సిజెన్ సరఫరా చేసిన ఆక్సిజెన్ ఎక్స్ ప్రెస్ లు

న్యూఢిల్లీ, జూన్ 14:అన్ని రకాల అవరోధాలనూ అధిగమిస్తూ, కొత్త ఉపాయాలు కనుక్కుంటూ భారత రైల్వేలు ఈ కరోనా సమయంలో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు ద్రవరూప మెడికల్ ఆక్సిజెన్ ను సరఫరా చేయగలిగింది. రైల్వేశాఖ వారి ఆక్సిజెన్ ఎక్స్ ప్రెస్ లు 30,000 మెట్రిక్ టన్నుల మైలురాయిని అధిగమించి దేశసేవలో తమ పాత్రను మరోమారు చాటుకున్నాయి. ఇప్పటిదాకా భారతీయ రైల్వేలు దేశం నలుమూలలా ఉన్న అనేక రాష్ట్రాలకు 30182 మెట్రిక్ టన్నుల ఆక్సిజెన్ ను 1734 టాంకర్ల ద్వారా అందజేశాయి.

వివిధ రాష్ట్రాలకు ఊరట కలిగిస్తూ మొత్తం 421 ఆక్సిజెన్ ఎక్స్ ప్రెస్ లు తమ ప్రయాణాన్ని పూర్తిచేసుకున్నాయి. అందులో కేవలం దక్షిణాది రాష్ట్రాలకు అందజేసిన ఆక్సిజెన్ మాత్రమే 15,000 మెట్రిక్ టన్నులుంది. ఆంధ్రప్రదేశ్ కు 3600 టన్నులు, కర్నాటకకు 3700 టన్నులు, తమిళనాడుకు 4900 టన్నులు సరఫరా చేసింది. ఈ వార్త వెలువరించే సమయం లోనూ లోడ్ చేసుకున్న రెండు రైళ్ళు 10 టాంకర్లలో 177 మెట్రిక్ టన్నుల ఆక్సిజెన్ ను మోసుకుంటూ మార్గమధ్యంలో ఉన్నాయి.

ఆక్సిజెన్ ఎక్స్ ప్రెస్ లు సరిగ్గా 50 రోజుల కిందట ఏప్రిల్ 24న మహారాష్ట్రలో 126 మెట్రిక్ టన్నుల ఆక్సిజెన్ తో తమ యాత్ర ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సి ఉంది. ఆక్సిజెన్ అడిగిన రాష్ట్రాలకు అతితక్కువ సమయంలోఅందజేయటం భారతీయ రైల్వేల ఘనత అనే చెప్పాలి. మొత్తంగా ఈ రైళ్ళు 15 రాష్ట్రాలకు ఆక్సిజెన్ అందజేశాయి. అవి: ఉత్తరాఖండ్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హర్యానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, అస్సాం.

ఈ పత్రికా ప్రకటన వెలువడే సమయం వరకు మహారాష్ట్రలో 614 మెట్రిక టన్నుల ఆక్సిజెన్ దించారు. ఉత్తరప్రదేశ్ లో 3797 టన్నులు, మధ్యప్రదేశ్ లో 656 టన్నులు, ఢిల్లీలో 5722 టన్నులు, హర్యానాలో 2354 టన్నులు, రాజస్థాన్ లో 98 టన్నులు, కర్నాటకలో 3782 టన్నులు, ఉత్తరాఖండ్ లో 320 టన్నులు, తమిళనాడులో 4941 టన్నులు, ఆంధ్రప్రదేశ్ లో 3664 టన్నులు, పంజాబ్ లో 225 టన్నులు, కేరళలో 513 టన్నులు, తెలంగాణలో 2972 టన్నులు, జార్ఖండ్ లో 38 టన్నులు, అస్సాంలో 480 టన్నులు దించటం పూర్తయింది.

ఆక్సిజెన్ ఎక్స్ ప్రెస్ లు ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా 15 రాష్ట్రా లలోని 39 నగరాలు, పట్టణాలలో ఆక్సిజెన్ ను దించాయి. అవి: ఉత్తరప్రదేశ్ లోని లక్నో, వారణాసి, కాన్పూర్, బరేలీ, గోరఖ్ పూర్, ఆగ్రా మధ్యప్రదేశ్ లోని సాగర్, జబల్పూర్, కట్నీ, భోపాల్, మహారాష్ట్రలోని నాగపూర్, నాసిక్, పూణె, ముంబయ్, సోలాపూర్, తెలంగాణలో హైదరాబాద్, హర్యానాలోని ఫరీదాబాద్, గురుగావ్, ఢిల్లీలోని తుగ్లకాబాద్, ఢిల్లీ కంటోన్మెంట్, ఓఖ్లా,రాజస్థాన్ లోనిఒ కోట, కనక్ పరా, కర్నాటకలోని బెంగళూరు, ఉత్తరాఖండ్ లో డెహ్రాడూన్, ఆంధ్రప్రదేశ్ లో నెల్లూరు, గుంటూరు తాడిపత్రి, విశాఖపట్నం, కేరళలో ఎర్నాకుళం, తమిళనాడులో తిరువళ్ళూరు, చెన్నై, తూత్తుకుడి, కోయంబత్తూరు, మదురై, పంజాబ్ లోని భటిండా, ఫిల్లౌర్, అస్సాంలోని కామరూప్, జార్ఖండ్ లోని రాంచీ

భారతీయ రైల్వేలు అన్ని మార్గాలలో ఆక్సిజెన్ అందించటానికి వీలుగా సన్నాహాలు చేసుకోగలిగింది., అందువలన ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా అందుకు అనుగుణంగా అతి తక్కువ సమయంలో చేరుకోగల ప్రణాళికతో సిద్ధంగా ఉంది. ఆక్సిజెన్ తీసుకురావటానికి అవసరమైన టాంకర్లను ఆయా రాష్ట్రాలు సమకూర్చుతాయి. పశ్చిమాన హాపా, బరోడా, ముంద్రా మొదలుకొని తూర్పున రూర్కెలా, దుర్గాపూర్, టాటా నగర్, అంగుల్ నుంచి ఆక్సిజెన్ ను తీసుకొని ఉత్తరాఖండ్, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హర్యానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు అందజేయగలిగింది. అలా ఎక్కడినుంచి ఎక్కడికైనా మోసుకెళుతూ సంక్లిష్టమైన కార్యక్రమాన్ని సైతం నిర్దిష్టంగా, నిర్దుష్టంగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయగలిగింది.

సాధ్యమైనంత వేగంగా తక్కువ సమయంలో చేరేలా చూడటానికి రైల్వే శాఖ సరకు రవాణాలో సరికొత్త ప్రమాణాలు సృష్టించుకొని అందుకు అనుగుణంగా ఆక్సిజె న్ ఎక్స్ ప్రెస్ రైళ్ళు నడిపింది. ఎక్కువ దూరం నడిచే మూడు కీలకమైన మార్గాలలోని రైళ్ల సగటు వేగం గంటకు 55 కిలోమీటర్లకు పైనే ఉంది. అత్యంత ప్రాధాన్యమిస్తూ గ్రీన్ కారిడార్ లో దారి ఇస్తూ అత్యవసర పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించటంలోనూ, వివిధ జోన్ల మధ్య సమన్వయం సాధించటం వల్లనే ఇది సాధ్యమైంది. దీన్నొక సవాలుగా తీసుకొని రేయింబవళ్ళు అప్రమత్తంగా ఉండటం వల్లనే సకాలంలో ఆక్సిజెన్ అందించిన తృప్తి రైల్వేలకు దక్కింది. వివిధ సెక్టర్లలో సిబ్బంది మారటం లాంటి సాంకేతిక అనివార్యతలకు కేవలం ఒక నిమిషం మాత్రమే ఆపటం ఈ ఎక్స్ ప్రెస్ రైళ్లకిచ్చిన ప్రాధాన్యానికి అద్దం పట్టింది.

ఆక్సిజెన్ రైళ్ళ రాకపోకలకు అంతరాయం గాని ఆలస్యంగాని జరగకుండా చూసేందుకు అన్ని ట్రాక్ లూ తెరచి ఉంది నిర్వహణ కార్యకలాపాలలో పూర్తి అప్రమత్తంగా ఉండటం గమనించవచ్చు. అదే సమయంలో ఇతర సరకు రవాణా వేగం ఏ మాత్రమూ తగ్గకుండా చూడగలగటం కూడా విశేషం. ఆక్సిజెన్ రైళ్ళు నడపటం ఒక కొత్త అనుభవమే అయినా ఎప్పటికప్పుడు అందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటూ రైల్వే శాఖ ముందుకు సాగింది. ఈ రాత్రి కూడా పొద్దుపోయాక మరిన్ని ఆక్సిజెన్ రైళ్ళు ప్రయాణానికి సిద్ధమవుతున్నాయి.

టీఆర్ఎస్ లో చేరికపై ఎల్.రమణ క్లారిటీ

హైదరాబాద్ , జూన్ 14:తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు ఎల్. రమణ స్పందించారు. తాను ఎప్పుడూ పదవి కోసం ఆశించలేదన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పాటుపడుతున్నామన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితిలలో ఓటరు మమ్మల్ని నమ్మి ఓటు వేసిన వారికి మా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర రాజకీయాల్లో పరిస్థితులు మారాయన్నారు రమణ. అందుకే తాజా పరిస్థితుల్ని బట్టి ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నానని చెప్పారు.

టీఆర్ఎస్ పార్టీ వారితో తాను ఎలాంటి చర్చలు జరపలేదన్నారు. ఎప్పుడు తెలుగుదేశం పార్టీని నమ్ముకొని ముందుకు సాగానన్నారు. ఈ పార్టీలో ఉంటూనే ప్రజలకు తన వంతు సహాయం చేశానని తెలిపారు. తాను టిఆర్ఎస్ పార్టీ వాళ్లతో మాట్లాడినట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలు పూర్తి అవాస్తవమన్నారు. ఏవైనా ఉంటే మీడియా ద్వారా సమాచారం అందిస్తామని ఎల్ రమణ పేర్కొన్నారు. గత 27 సంవత్సరాలుగా టీడీపీలో కొనసాగుతున్నానని, స్వర్గీయ ఎన్టీఆర్, చనీద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటున్నానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ రాజకీయా విశ్వావిద్యాలయం అని తాను ఓ నిత్య విద్యార్థి అని చెప్పారు. కార్యకర్తలు, అభిమానుల నిర్ణయాన్ని గౌరవిస్తానని చెప్పారు. హుజరాబాద్ బిసి అభ్యర్థిగా తనతో ప్రయోగం చేస్తారని భావించలేదన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలు పూర్తి అవాస్తవం ఏవైనా ఉంటే మీడియా ద్వారా సమాచారం అందిస్తానని రమణ స్పష్టం చేశారు.

కోవిడ్-19 ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదిస్తున్న ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం : ఆసుపత్రుల విస్తరణ

న్యూఢిల్లీ, జూన్ 14:కోవిడ్–19 కేసుల సంఖ్య పెరుగుతున్న సమయంలో ఆసుపత్రుల్లో ఎదురవుతున్న మౌలిక సదుపాయాల కొరతను నివారించే అంశంలో మాడ్యులర్ ఆస్పత్రుల సేవలు ఉపశమనం కలిగిస్తున్నాయి. వినూత్నంగా రూపకల్పన జరిగిన మాడ్యులర్ ఆస్పత్రులను పనిచేస్తున్న ఆసుపత్రుల పక్కనే వాటి విస్తరణ ఆసుపత్రులుగా అందుబాటులోకి వస్తున్నాయి. వీటి నిర్మాణాన్ని చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ప్రైవేట్ రంగ సంస్థలు, దాతలు,వ్యక్తులు, సంఘాల నుంచి ప్రతిపాదనలను ఆహ్వానించింది. జాతీయ ప్రాధాన్యత కలిగిన మాడ్యులర్ ఆస్పత్రుల నిర్మాణంలో సహకరించాలని ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం కోరింది. కోవిడ్–19 నివారణ, వ్యాప్తిని నిరోధించడానికి వినూత్నరీతిలో కార్యక్రమాలను అమలు చేయవలసి ఉందని ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం గుర్తించింది. దీనిలోభాగంగా ఆసుపత్రుల విస్తరణ కార్యక్రమం రూపుదిద్దుకుంది. కోవిడ్–19 కేసులు ఎక్కువగా నమోదవుతున్న రాష్ట్రాల్లో కనీసం 50 మాడ్యులర్ ఆస్పత్రులను నిర్మించవలసి ఉంటుందని ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం గుర్తించింది. మద్రాస్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో అంకుర సంస్థగా ఏర్పాటైన మాడ్యులస్ హౌసింగ్ సంస్థ తక్కువకాలంలో నిర్మించడానికి వీలుగా మెడికాబ్ ఆసుపత్రులకు రూపకల్పన చేసింది. ఈ విధానంలో మూడు వారాల వ్యవధిలో పనిచేస్తున్న ఆసుపత్రికి విస్తరణగా 100 పడకలతో మాడ్యులర్ ఆసుపత్రిని నిర్మించవచ్చును. ప్రాణ రక్షణకు అవసరమ

కరోనా రోగులకు ఎమ్మెల్యే భగత్ పౌష్టికాహార కిట్ల పంపిణీ

నల్లగొండ, జూన్ 14:: జిల్లాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గుత్తా వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దవూర మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదేవిధంగా నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిలో కరోనా రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.

జమ్మూకాశ్మీర్‌లో శ్రీవారి ఆలయం.. రూ.33 కోట్లతో నిర్మాణం

న్యూఢిల్లీ, జూన్ 14:దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం సంకల్పించింది. ఈ క్రమంలో ఆదివారం జమ్మూకశ్మీర్ లో వెంకటేశ్వరస్వామి ఆలయానికి భూమిపూజ నిర్వహించారు. జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా శ్రీవారి ఆలయ నిర్మాణానికి పునాది రాయి వేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, తిరుమల ఆలయ ఈవో జవహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జమ్మూజిల్లాలోని మజిన్ గ్రామం దగ్గర 62 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. శ్రీవారి ఆలయం కోసం ప్రభుత్వం 62 ఎకరాల భూమిని 40 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చింది. ఈ ఆలయాన్ని రూ.33 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా నిర్మించనున్నారు. అంతేకాదు, కేవలం ఏడాదిన్నరలోనే ఆలయ నిర్మాణం పూర్తిచేయాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడతలో 27.72 కోట్ల రూపాయలతో వాహన మండపం, అర్చకులు, ఇతర పాలనా సిబ్బందికి వసతి గృహాలు, తీర్థయాత్రికులకు వేచి ఉండే హాల్స్, ఇతరమౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ పనులు, నీటిసరఫరా, విద్యుద్ధీకరణ వంటి పనులను పూర్తిచేస్తారు. రెండో విడతలో మొత్తం 5.50 కోట్ల రూపాయలతో వేదపాఠశాల, కళ్యాణమండపం నిర్మాణాలు పూర్తి చేస్తారు. 18 నెలల్లో నిర్మాణం పనులు పూర్తిచేయాలని టీటీడీ సంకల్పించింది.

లారీ డ్రైవర్ అయిన ఎంకామ్ చదివిన అమ్మాయి..

న్యూఢిల్లీ, జూన్ 14:ఎంకామ్ చదివిన ఓ అమ్మాయి లారీ డ్రైవింగ్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తోంది. కేరళలోని త్రిసూర్ కు చెందిన 24 ఏళ్ల దెలిషా 300 కిలోమీటర్ల పాటు అలుపు సొలుపు లేకుండా డ్రైవింగ్ చేస్తూ లారీ డ్రైవింగ్ మగాళ్లే కాదు, తానూ చేయగలనని నిరూపిస్తోంది. ఆమె తండ్రి పీఏ దేవిస్ లారీ డ్రైవర్ కావడంతో, దెలిషా ఆ దిశగా ఆసక్తి పెంచుకుంది. దేవిస్ కూడా ఎంతో ధైర్యంతో తన కుమార్తెను డ్రైవింగ్ చేసేందుకు ప్రోత్సహించారు. దెలిషా వారానికి మూడు పర్యాయాలు ఓ పెట్రోల్ ట్యాంకరును కొచ్చి నుంచి మళప్పురం వరకు తీసుకెళ్లి మళ్లీ తిరిగొస్తుంది. ఇరుంబనం వద్ద ఉన్న ఆయిల్ రిఫైనరీ నుంచి చమురును తిరూర్ లోని ఓ పెట్రోల్ బంకుకు ట్యాంకరు ద్వారా తరలించడం ఆమెకు ఎంతో ఇష్టమైన పనిగా మారింది.

గత మూడేళ్లుగా దెలిషా కేరళ రోడ్లపై తన ట్యాంకరు లారీని పరుగులు పెట్టిస్తోంది. ఓసారి రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా, దెలిషా లారీని కూడా ఆపారు. డ్రైవింగ్ సీట్లో అమ్మాయిని చూసి వారు విస్మయానికి గురయ్యారు. సార్, ఓ చిన్న అమ్మాయి ట్యాంకరు లారీ నడుపుతోంది అంటూ తమ పై అధికారులకు సమాచారం అందించారు. ఆపై, దెలిషా డ్రైవింగ్ లైసెన్స్ (హెవీ వెహికిల్), ప్రమాదకర వస్తువులు రవాణా చేసే లైసెన్స్, ఇతర అనుమతి పత్రాలు చూసి మరింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అమ్మాయి అయినప్పటికీ నిబ్బరంగా లారీ నడుపుతున్న తీరు చూసి అధికారులు సైతం ఆమెను అభినందించారు.

తొలుత టూ వీలర్ నడపడం నేర్చుకున్న దెలిషా, ఆపై ఫోర్ వీలర్ డ్రైవింగ్ ను కూడా నేర్చేసుకుంది. ఈ క్రమంలో తన తండ్రి నడిపే పెట్రోల్ ట్యాంకరు డ్రైవింగ్ ను కూడా కొద్దికాలంలోనే వంటబట్టించుకుంది. 16 ఏళ్ల వయసులోనే దెలిషా లారీ నడిపిందంటే ఆమె నైపుణ్యం, తపన ఎలాంటివో అర్థం చేసుకోవచ్చు. మల్టీయాక్సిల్ వోల్వో బస్సు నడపాలన్నది దెలిషా కల. అందుకు వీలుగా ప్రత్యేక లైసెన్స్ కోసం ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించింది.

జిల్లాలలో ఏమేమి కూలుస్తాడో: కేసీఆర్ పై రామలమ్మ సెటైర్

హైదరాబాద్ , జూన్ 14:పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి పనుల్ని తానే స్వయంగా తనిఖీ చేస్తానని సీఎం కేసీఆర్ అధికారులను వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, దీనిపై బీజేపీ నాయకురాలు విజయశాంతి స్పందించారు. కేసీఆర్ చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అని ఆమె ఎద్దేవా చేశారు.

'తెలంగాణ సీఎం కేసీఆర్ గారు అధికారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి పనుల్ని తానే స్వయంగా చెకింగ్ చేస్తానని, చెప్పకుండా వచ్చి పరిశీలిస్తానని అన్నారు. ఆఫీసర్లు అందుబాటులో ఉండి తానడిగిన రిపోర్టులివ్వాలని? తేడా వస్తే స్పాట్‌లోనే సస్పెన్షన్లు ఉంటాయని సీరియస్‌గా హెచ్చరించారు. సీఎం మాటలకు భయపడాల్సిన పనిలేదని అధికారులకు బాగా తెలుసు. ఎందుకంటే, ఆయన ఒక మాట అన్నారంటే, అది జరిగే పని కాదని అందరికీ తెలుసు. వస్తున్నా వస్తున్నా అనడమే గాని? ఓట్ల పండగప్పుడు తప్ప ఫాంహౌస్, ప్రగతి భవన్ వదిలి కేసీఆర్ రారని అందరికీ బాగా అర్థమైంది. సాగర్ ఎన్నికలప్పుడు 15 రోజుల్లో మళ్లీ సాగర్ వచ్చి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానన్నారు. నెలన్నర దాటినా అతి గతి లేదు. అంతకు ముందు హుజూర్ నగర్ ఎన్నికలప్పుడు వచ్చి 15, 20 రోజుల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వరకు పర్యటించి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానన్నారు? ఏడాదిన్నరైనా సారు అడ్రస్ లేదు."

"ఇక చాలా ఏళ్ల కిందట వరంగల్ నగరంలోని మురికివాడలకు వచ్చి? వారికి కొత్త ఇళ్లు కట్టిస్తానని, దావత్ చేసుకోవడానికి 5 నెలల్లో మళ్లీ వస్తానని అన్నారు? ఏం జరిగిందో చెప్పక్కర్లేదు. ఇక ఈ తాజా చెకింగులు, వార్నింగుల అర్థమేంటో నేను చెప్పాల్సిన పనిలేదు. ఆయన దర్శనం కావాలంటే మళ్లీ అక్కడ ఓట్ల పండగ రావాలేమో? కాదు, తప్పదు అనుకుంటే ఏవో కొన్ని చోట్లకు వెళ్ళి ముఖం చూపించి తిరిగిరావడమే తప్ప, ఈ సీఎం గారు తన పనితీరుతో తెలంగాణను ఉద్ధరిస్తారంటే చిన్న పిల్లలు కూడా నమ్మే పరిస్థితి లేదు. అయినా, వెళితే మంచిదే. ఎంతమంది ఉద్యోగాలు, 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్ళు, నిర్వాసితుల పరిహారం బాధితులు, ఇంకా? ధాన్యం కొనుగోళ్ళు కాక నష్టపడిన రైతులు సీఎం గారిని అడ్డుకుంటారో తెలుస్తుంది. కానీ, బాధాకరం ఏమిటంటే, ఇక వారిపై ఈ ముఖ్యమంత్రి గారి జులుం, కుక్కలు, చెప్పులు అంటూ శాపనార్థాలు? కవర్ చేసిన జర్నలిస్టులపై కేసులు, జైళ్లు వంటి చిత్రవిచిత్ర తిక్క తుగ్లక్ విన్యాసాలన్నీ కూడా ఆవిష్కృతం చెయ్యొచ్చు. అలాగే ఈ సీఎం గారు సెక్రెటేరియట్ వెళ్లి చూస్తే కూల్చివేత?. ప్రగతి భవన్‌కు పంపితే పక్క భవనాల కూల్చివేత? వరంగల్‌కు వెళితే జైలు కూల్చివేత?. ఇప్పుడు జిల్లాలలో ఏమేమి కూలుస్తాడో అని ప్రజలు భీతిల్లే పరిస్థితులు కూడా వినబడుతున్నాయ్' అంటూ విజయశాంతి విమర్శించారు.

హైడ్రోజన్ ఇంధన అణు ఆధారిత పైలట్ ప్రాజెక్టుల కోసం 'ఈవోఎల్' ఆహ్వానించిన ఎన్‌టీపీసీ

న్యూఢిల్లీ, జూన్ 14:కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని, భారత్‌లోనే అతి పెద్ద సమీకృత విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్‌టీపీసీ, తన ప్లాంటు ప్రాంగణాల్లో రెండు పైలెట్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ 'ఆసక్తి వ్యక్తీకరణలను' (ఈవోఎల్) ఆహ్వానించింది. ఆ ప్రాజెక్టులు 'స్వతంత్ర ఇంధన అణు ఆధారిత బ్యాకప్ విద్యుత్ వ్యవస్థ', 'ఎలక్ట్రోలైజర్ ద్వారా హైడ్రోజన్ ఉత్పత్తితో స్వతంత్ర ఇంధన అణు ఆధారిత మైక్రోగ్రిడ్ వ్యవస్థ'. ఈ ప్రాజెక్టుల ద్వారా పర్యావరణహిత, స్వచ్ఛ ఇంధనం ఉత్పత్తి దిశగా తన అడుగులను ఎన్‌టీపీసీ బలోపేతం చేసుకుంటుంది. ప్రాజెక్టుల అమలు, వాణిజ్యీకరణకు ఆయా సంస్థలకు సాయపడుతుంది. విద్యుత్ కోసం హైడ్రోజన్ సాంకేతికతను వినియోగించాలన్న ఎన్‌టీపీసీ ప్రయత్నాల్లో ఈ ప్రాజెక్టులు భాగం. విద్యుత్ ప్లాంట్ ఫ్లూ గ్యాస్, హైడ్రోజన్ నుంచి విద్యుత్ విశ్లేషణ ద్వారా తీసుకున్న మెథనాల్ ఇంటిగ్రేటింగ్ కార్బన్ తయారీ కోసం సంస్థ ఇప్పటికే ఒక పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. కార్బన్ సంగ్రహణం, గ్రీన్ హైడ్రోకార్బన్ సంశ్లేషణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇది బలమైన అడుగు. ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడానికి, బ్యాకప్ విద్యుత్ అవసరాల కోసం హైడ్రోజన్ ఆధారిత ఇంధన కణాలు-ఎలక్ట్రోలైజర్ వ్యవస్థల వినియోగాన్ని ఎన్‌టీపీసీ పరిశీలిస్తోంది. ప్రస్తుతానికి బ్యాకప్ విద్యుత్, మైక్రోగ్రిడ్ అవసరాలు డీజిల్ ఆధారిత విద్యుత్ జనరేటర్ల ద్వారా తీరుతున్నాయి. హైడ్రోజన్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాల ముందస్తు వినియోగపరంగా చూస్తే, డీజిల్ జనరేటర్లకు పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను రూపొందించడానికి ఎన్‌టీపీసీ కృషి చేస్తోంది.

అంతర్జాతీయ యోగ దినోత్సవ నిర్వహణకు సన్నాహక సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 14:ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక సమావేశాన్ని మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా సంస్థ (ఎండీఎన్ఐవై)తో కలసి ఆయుష్ మంత్రిత్వశాఖ ఘనంగా నిర్వహించింది. శుక్రవారం రాత్రి గంటకు పైగా జరిగిన సమావేశానికి ఇద్దరు కేంద్రమంత్రులతో సహా ప్రముఖ యోగా గురువులు, యోగా నిపుణులు హాజరయ్యారు, వర్చువల్ విధానములో జరిగిన సమావేశంలో యోగా కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'నమస్తే యోగా' యాప్ ను ఆవిష్కరించారు. సమావేశంలో పాల్గొన్న మంత్రులు, యోగా గురువులు, నిపుణులు యోగా ప్రాధాన్యతను దీనివల్ల దైనందిన జీవితంలో వచ్చే మార్పులను, యోగా వల్ల మానవాళికి, వ్యక్తులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ ప్రకాష్ జవదేకర్, కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి శ్రీ కిరెన్ రిజిజు తెలిపారు. 'యోగా చేయండి-ఇంట్లో ఉండండి ' అన్న నినాదంతో 2021 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఆరోగ్య రంగంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో దీనికి ప్రాధాన్యత ఉందని అన్నారు. యోగా చేయడం వల్ల రోగనిరోధకశక్తి ఎలా పెరుగుతుంది ఒత్తిడి నుంచి ఎలా తప్పించుకోవచ్చును అన్న అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆరోగ్య సంరక్షణ, రోగ నివారణ అంశాల్లో యోగాకి ఉన్న ప్రాధాన్యతను వివరించారు. గతంలో కంటే ఎక్కువగా ప్రజలు ఎక్కువగా అంతర్జాతీయ యోగ దినోత్సంలో పాల్గొనేలా చూడాలన్న లక్ష్యంతో ఈసారి కార్యక్రమాలను రూపొందించామని మంత్రి తెలిపారు. యోగాతో కలిగే శారీరక, మానసిక శాంతిని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తెలుసుకుని యోగా పాటించేలా చూస్తామని అన్నారు. యోగా కోసం ప్రత్యేకంగా రూపొందించిన ' నమస్తే యోగా' యాప్ ప్రారంభించిన మంత్రి ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించి,యోగాకి సంబందించిన అన్ని అంశాలతో దీనికి రూపకల్పన చేశామని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో యోగాకి కేవలం ఆరోగ్యపరంగా మాత్రమే కాకుండా మానవాళి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చే అంశంగా గుర్తించవలసి ఉంటుందని యోగా గురువులు స్పష్టం చేశారు. జీవనశైలిలో మార్పులు తీసుకొని రాడానికి యోగా ఉపకరిస్తుందని అన్నారు.

కోవిడ్ క్లిష్ట పరిస్థితి నుంచి బయటపడే మార్గాన్ని యోగా చూపిస్తుందని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి యోగా చేయాలని సద్గురు జగ్గీ వాసుదేవ్ సూచించారు. యోగా అనేది ప్రాచీన కాలం నుండి అభ్యసిస్తున్న ఒక చికిత్స మాత్రమే కాదు, ఇది ఒక జీవన విధానం అని స్వామి చిదానంద్ సరస్వతి అన్నారు. సమగ్ర జీవనానికి యోగ ఒక శాస్త్రీయ విధానమని ఎస్ వ్యాస విశ్వవిద్యాలయం ఉపకులపతి హెచ్ ఆర్ నాగేంద్ర అన్నారు. సిస్టర్ శివానీ, స్వామి భారత్ భూషన్, ప్రొఫెసర్ తనూజనేసరి, డాక్టర్ బిఎన్ గంగాధర్, శ్రీ కమలేష్ డి. పటేల్, శ్రీ ఓపి తివారీ, యోగాచార్య మరియు శ్రీ ఎస్. శ్రీధరనాల్సో తమ అభిప్రాయాలను వివరించారు.

యోగకి ప్రాచుర్యం కల్పించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న చర్యలను ఆయుష్ కార్యదర్శి వి.డి. రాజేష్ కోటేచా మరియు జాయింట్ సెక్రటరీ పిఎన్ రంజిత్ కుమార్ వివరించారు.

20 జూన్ 2021 నుండి 21 వ తేదీ సాయంత్రం 7 గంటలకు డిడి ఇండియాలో ప్రసారం కానున్న10-ఎపిసోడ్ సిరీస్ సన్నాహక సమావేశంతో ప్రారంభం అయ్యింది. . ఈ ధారావాహికను మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఓఆఐఎజ) నిర్మించింది.

శ్రీనగర్ లో డిఆర్డీఓ అభివృద్ధి చేసిన 500 పడకల కోవిడ్ ఆస్పత్రిలో సేవలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 14:శ్రీనగర్ లోని ఖోన్మోహ్ వద్ద 500 పడకల కోవిడ్ ఆసుపత్రి పనిచేయడం ప్రారంభించింది. ఈ ఆసుపత్రిని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) 17 రోజుల వ్యవధిలో ఏర్పాటు చేసింది. పిఎమ్ కేర్స్ ఫండ్ ద్వారా దీనికి నిధులు సమకూరుతాయి. ఈ కోవిడ్ సదుపాయంలో వెంటిలేటర్లతో 125 ఐసియు పడకలు ఉన్నాయి, వీటిలో 25 ప్రత్యేకంగా పిల్లలకు కేటాయించారు. 62 కెఎల్ లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ స్టోరేజ్ ట్యాంకుల నుండి మొత్తం 500 పడకలకు నిరంతర ఆక్సిజన్ సరఫరా అందుబాటులో ఉంది. ఆసుపత్రి నిర్వహణ, వైద్యులు, పారా మెడికల్ సిబ్బందిని జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంత పరిపాలన విభాగం సమకూరుస్తుంది.

ఉష్ణోగ్రతలు సమతుల్యాన్ని పాటించేలా, సౌకర్యవంతంగా పర్యావరణం ఉండేలా ఆస్పత్రికి కేంద్రీకృత ఎయిర్ కండిషన్ ను ఏర్పాటు చేశారు.

వైద్యులు, పారామెడికల్ సిబ్బందికి ప్రత్యేక బ్లాక్ లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో సరైన అగ్నినిరోధక ఏర్పాటు, మార్చురీ, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

వైఫై, సీసీ టీవీ లతో పాటు హెల్ప్ లైన్ నంబర్లను కూడా అందుబాటులోకి తెచ్చి, ఆధునిక నిర్వహణ పద్ధతులను అమలు చేస్తున్నారు. ఇందుకోసం ఒక సాఫ్ట్ వేర్ ను కూడా నిర్వహిస్తున్నారు. అతి శీతల పరిస్థితులు ఉంటాయి కాబట్టి అందుకు అనుగుణంగా డాక్టర్లు, పారామెడికల్, భద్రతా సిబ్బందికి తగు ఏర్పాటు చేశారు.

రక్షణమంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ యుద్ధ కార్యకలాపాల చరిత్రల ఆర్కైవింగ్, డిక్లాసిఫికేషన్ & సంకలనంపై విధానాన్ని ఆమోదించారు

న్యూఢిల్లీ, జూన్ 14:రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆర్కైవింగ్, డిక్లాసిఫికేషన్ మరియు యుద్ధ/ కార్యకలాపాల చరిత్రల సంకలనం / ప్రచురణపై విధానాన్ని ఆమోదించారు. రక్షణ మంత్రిత్వ శాఖలోని సర్వీసులు, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్, అస్సాం రైఫిల్స్ మరియు ఇండియన్ కోస్ట్ గార్డ్ వంటి సంస్థల యుద్ధ డైరీలు, లెటర్స్ ఆఫ్ ప్రొసీడింగ్స్ ద ఆపరేషనల్ రికార్డ్ బుక్స్ మొదలైన రికార్డులను సరైన రక్షణ, ఆర్కైవల్ మరియు చరిత్రలను వ్రాయడం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ చరిత్ర విభాగానికి బదిలీ చేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, రికార్డుల వర్గీకరణ బాధ్యత పబ్లిక్ రికార్డ్ యాక్ట్ 1993 మరియు పబ్లిక్ రికార్డ్ రూల్స్ 1997 లో పేర్కొన్న విధంగా సంబంధిత సంస్థలపై ఉంటుంది. ఈ విధానం ప్రకారం రికార్డులను సాధారణంగా 25 సంవత్సరాలలో వర్గీకరించాలి. 25 సంవత్సరాల కంటే పాత రికార్డులను ఆర్కైవల్ నిపుణులు అంచనా వేయాలి. మరియు యుద్ధ/ కార్యకలాపాల చరిత్రలను సంకలనం చేసిన తర్వాత నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియాకు బదిలీ చేయాలి.

యుద్ధ / కార్యకలాపాల చరిత్రలను సంకలనం చేసేటప్పుడు, ఆమోదం పొందేటప్పుడు మరియు ప్రచురించేటప్పుడు వివిధ విభాగాలతో సమన్వయానికి చరిత్ర విభాగం బాధ్యత వహిస్తుంది. జాయింట్ సెక్రటరీ, ఎంఓడీ నేతృత్వంలోని ఒక కమిటీ యొక్క రాజ్యాంగాన్ని ఈ విధానం తప్పనిసరి చేస్తుంది. మరియు యుద్ధం / కార్యకలాపాల చరిత్రల సంకలనం కోసం సేవలు, ఎంఈఏ, ఎంహెచ్ ఏ మరియు ఇతర సంస్థల ప్రతినిధులు మరియు ప్రముఖ సైనిక చరిత్రకారులను (అవసరమైతే) కలిగి ఉంటుంది.

యుద్ధ/ కార్యకలాపాల చరిత్రల సంకలనం మరియు ప్రచురణకు సంబంధించి ఈ విధానం స్పష్టమైన కాలక్రమాలను నిర్దేశించింది. యుద్ధం / కార్యకలాపాలు పూర్తయిన రెండేళ్లలో పైన పేర్కొన్న కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ తరువాత, రికార్డుల సేకరణ మరియు సంకలనం మూడేళ్లలో పూర్తి చేసి, సంబంధిత వారందరికీ అందించాలి.

నేర్చుకున్న పాఠాలను విశ్లేషించడానికి మరియు భవిష్యత్తులో జరిగే తప్పులను నివారించడానికి యుద్ధ రికార్డులను వర్గీకరణపై స్పష్టమైన కట్ విధానంతో వ్రాయవలసిన అవసరాన్ని కె సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని కార్గిల్ రివ్యూ కమిటీ మరియు ఎన్ ఎన్ వోహ్రా కమిటీ సిఫార్సు చేసింది. కార్గిల్ యుద్ధం తరువాత, జాతీయ భద్రతపై గోమ్ సిఫార్సులు కూడా అధికారిక యుద్ధ చరిత్ర యొక్క అర్థతను పేర్కొన్నాయి.

యుద్ధ చరిత్రలను సకాలంలో ప్రచురించడం వల్ల ప్రజలకు సంఘటనల గురించి ఖచ్చితమైన సమాచారం అందిస్తుంది. అలాగే విద్యా పరిశోధనలకు ప్రామాణికమైన విషయాలను అందిస్తుంది. మరియు అబద్ధమైన వదంతులను నివారిస్తుంది.

సాగర్ జిల్లాలోని బినా వద్ద ఆక్సిజన్ సౌకర్యంతో కూడిన 200 పడకల కోవిడ్ ఆసుపత్రిని ప్రారంభించిన - పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మరియు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ, జూన్ 14:మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని సాగర్ జిల్లా బినా వద్ద తాత్కాలిక కోవిడ్ ఆసుపత్రిని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, ఉక్కు శాఖల మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మరియు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు ప్రారంభించారు. ఆక్సిజన్ సౌకర్యంతో కూడిన 200 పడకల భారీ కోవిడ్-19 సంరక్షణ సౌకర్యాన్ని బి.పి.సి.ఎల్. కి చెందిన బినా చమురు శుద్ధి కర్మాగారం సమీపంలో ఏర్పాటు చేశారు. ఇక్కడ అవసరమైన ఆక్సిజన్ ను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బి.పి.సి.ఎల్) యొక్క 100 శాతం అనుబంధ సంస్థ అయిన భారత్ ఒమన్ రిఫైనరీస్ లిమిటెడ్ (బి.ఓ.ఆర్.ఎల్) సంస్థ అందిస్తోంది.

ఈ సందర్భంగా, టీకాలు వేసే కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఫ్రంట్-లైన్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా టీకాలు ఇవ్వడానికి బి.ఓ.ఆర్.ఎల్. ఏర్పాట్లు చేసింది. రిఫైనరీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు మరియు ఫ్రంట్-లైన్ కార్మికులందరికీ టీకాలు ఇవ్వడం కోసం బి.ఓ.ఆర్.ఎల్.

ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇద్దరు ప్రముఖులు, ఈ సందర్భంగా, ఆక్సిజన్ బాట్లింగ్ మరియు రీఫిల్లింగ్ ప్లాంట్ కు కూడా శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంటు, రోజుకు 25 టన్నుల ఆక్సిజన్ (రోజుకు, 2000 ఆక్సిజన్ సిలిండర్లు) నింపగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

చుట్టుపక్కల జిల్లా ఆసుపత్రుల ఆక్సిజన్ అవసరాన్ని ఇది తీర్చగలదు.

ఈ కార్యక్రమంలో - మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మంత్రులు శ్రీ గోపాల్ భార్గవ, శ్రీ భూపేంద్ర సింగ్, శ్రీ గోవింద్ సింగ్ రాజ్‌పుత్, డాక్టర్ అరవింద్ సింగ్ భదోరియాలతో పాటు, సాగర్ కు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ్‌బహదూర్ సింగ్; బినా శాసన సభ్యుడు శ్రీ మహేష్ రాయ్ ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, బినా రిఫైనరీ, ఈ ఆసుపత్రికి, రోజుకు 90 శాతం స్వచ్ఛత కలిగిన 10 టన్నుల ఆక్సిజన్ వాయువుతో పాటు, రోజుకు 4 లక్షల లీటర్ల చొప్పున తాగునీటిని కూడా సరఫరా చేస్తుందని, తెలియజేశారు. బి.పి.సి.ఎల్. ప్రయత్నాలను ఆయన ప్రశంసిస్తూ, కోవిడ్-19 ను సమర్థవంతంగా ఎదుర్కోడానికి వీలుగా ఆసుపత్రి సంసిద్ధతను పూర్తి స్థాయిలో బలోపేతం చేయడానికి బినా రిఫైనరీ కట్టుబడి ఉందని, పేర్కొన్నారు.

ఈ కరోనా మహమ్మారిని నియంత్రించడానికి రాష్ట్రంలో కోవిడ్ నిర్వహణ వ్యూహాన్ని రూపొందించి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి మరియు ముఖ్యమంత్రి బృందాన్ని శ్రీ ప్రధాన్ అభినందిస్తూ, మధ్యప్రదేశ్ఎం లోని 50 జిల్లాల్లో పాజిటివిటీ రేటు ఒక శాతం కన్నా తక్కువగా నమోదయ్యిందని, తెలిపారు. కోవిడ్ -19 మహమ్మారిని, శతాబ్దానికి ఒకసారి వచ్చే సంక్షోభంగా ఆయన పేర్కొంటూ, కోవిడ్-19 రెండవ దశ వ్యాప్తికి వ్యతిరేకంగా పోరాడుతూ, గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ప్రజల ప్రాణాలు కాపాడటానికి భారత ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, వివరించారు.

కోవిడ్ నుండి రక్షణ పొందడానికి, టీకా ఉత్తమ ఎంపిక అని, తద్వారా, దేశంలో మూడవ దశ వ్యాప్తిని నివారించవచ్చునని, ఆయన పేర్కొన్నారు. "అందరికీ ఉచిత టీకా" కార్యక్రమం జూన్, 21వ తేదీ నుండి ప్రారంభం కానుంది. త్వరలో దేశంలో టీకాల కొరత ఉండదని, ఆయన హామీ ఇచ్చారు.

ఆన్ లైన్ మోసాలపై కస్టమర్లకు ఎస్‌బిఐ హెచ్చరిక..

హైదరాబాద్ , జూన్ 14:ఆన్ లైన్ మోసాలపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లను మరోసారి అప్రమత్తం చేసింది. ఖాతాదారులు మోగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఆన్‌లైన్‌లో ఎటువంటి సున్నితమైన వివరాలను ఎవ్వరితోను పంచుకోవద్దని హెచ్చరించింది. నెట్‌బ్యాంకింగ్‌కు సంబంధించిన పాస్‌వర్డ్‌లు, డేటాప్‌బర్త్ వివరాలు, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ యూజర్ నేమ్ గానీ, పాస్‌వర్డ్, ఏటీఎం నెంబర్, బ్యాంకు అకౌంట్, ఏటీఎం కార్డు పిన్ నెంబర్, సీవీవీ, ఓటీపీలు ఇతరులకు చెప్పవద్దని, లేకపోతే నిలువునా మోసపోవాల్సి ఉంటుందని ఎస్‌బీఐ హెచ్చరికలు జారీ చేస్తూ ట్విట్టర్‌లో ఓ పోస్టు చేసింది. అలాగే ఎవరైనా ఎస్‌బీఐ నుంచి ఫోన్‌లు చేస్తూ మీ బ్యాంకు వివరాలు, డెబిట్ కార్డు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవదని తెలిపింది.

ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న దృష్ట్యా కస్టమర్లు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తోంది ఎస్‌బీఐ. అయితే చాలా మంది బ్యాంక్ లావాదేవీలు, బ్యాంకులకు సంబంధించి ఇతర పనులు ఎక్కువ మంది మొబైల్‌లో ఆన్‌లైన్ ద్వారానే చేసుకుంటున్నారు. ఇలాంటి వారిని ఆసరా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు నిలువునా దోచేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలనే పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు కూడా గట్టి నిఘానే పెట్టారు.

పునరుత్పాదక శక్తి వనరుగా పవన విద్యుత్

(15 జూన్ 'ప్రపంచ పవనశక్తి దినం' సందర్భంగా)

పవనంలో దాగి ఉన్న గతిశక్తిని ఉపయోగించి టర్బైన్ల ద్వారా విద్యుత్/ యాంత్రికశక్తిని ఉత్పత్తి చేయడాన్ని విండ్ పవర్ అంటాం. పవనశక్తి పర్యావరణహితంగా, సులభంగా, చవకగా, ఉద్యోగాల్ని కల్పిస్తూ, కార్బన్ ఉద్గారాలు లేకుండా, తక్కువ స్థలంతో ఉత్పత్తి లాంటి ప్రయోజనాలను కలిగి ఉంటుంది. పవనశక్తి ప్రతికూలతల్లో ఏడాది పాటు ఉత్పత్తి చేయడం వీలు కాకుండా వాతావరణ పరిస్థితులను బట్టి అప్పుడప్పుడు మాత్రమే ఉత్పత్తి చేయడం జరుగుతుంది. పవనశక్తి ఉత్పత్తిలో శబ్ద మరియు విజ్యువల్ కాలుష్యం కలుగుతాయి. పర్యావరణం, జంతువులపై దుష్ప్రభావం కూడా పవనశక్తి ఉత్పత్తితో జరుగవచ్చు. ప్రపంచ పవనశక్తి మండలి, విండ్‌యూరోప్ సంయుక్తంగా ప్రతి ఏట 15 జూన్ రోజున 'ప్రపంచ పవనశక్తి దినం' పాటించుట జరుగుతున్నది. 2011లో 30 దేశాలు పాల్గొన్న ఈ వేదికలో నేడు 80కి పైగా ప్రపంచదేశాలు ప్రపంచ పవనశక్తి దినం నిర్వహించుట జరుగుతున్నది. శిలాజ తరిగే సాంప్రదాయ ఇంధన వనరులు పరిమితంగా ఉన్నందున వాటి కొరతతో పాటు అవి కలిగించే పర్యావరణ కాలుష్యం కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. తరగని సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌరశక్తి, పవనశక్తి, అలల శక్తి లాంటివి ప్రత్యామ్నాయ పర్యావరణహిత శక్తి వనరులుగా భవిష్యత్తు ప్రపంచ ప్రగతిని శాసిస్తూ విశ్వ మానవాళికి తోడ్పడనున్నాయి. 15 జూన్ 2007న ప్రారంభమైన ప్రపంచ పవనశక్తి దినం వేదికగా తరగని పునరుత్పాదక సాంప్రదాయేతరశక్తి వనరుగా పవనశక్తి ప్రాధాన్యతను వివరిస్తూ, వాటి ఉత్పత్తిని పెంచడం, శక్తిని ఆదా చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం లాంటి అంశాల్లో సాధారణ ప్రజలకు మరియు విద్యార్థులకు వివరించుట జరుగుతుంది. తరగని సాంప్రదాయేతర శక్తి వినియోగంతో కార్బన్ ఉద్గారాలు తగ్గుతూ, భూతాపం 1.5 డిగ్రీలు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

భారతదేశంతో 7600 కిమీ సముద్రతీరం ఉన్నది. ఈ సముద్రతీరాలు మూడు వైపులా నీటితో చుట్టబడి, పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉంది. 2015లో భారత తరగని ఇంధన వనరుల మంత్రిత్వశాఖ నేతృత్వంలో 'నేషనల్ ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ పాలసీ' ద్వారా పవనశక్తి ఉత్పత్తులను దేశవ్యాప్తంగా ప్రోత్సహిస్తున్నది. దాదాపు 90 శాతం పవనశక్తి కేంద్రాలు నెలకొన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్నాటక, యంపి, మహారాష్ట్ర, రాజస్థాన్ మరియు తమిళనాడులు ముందు వరుసలో ఉన్నాయి. మార్చి - 2021 వివరాల ప్రకారం ఇండియాలో 39.25 జిడబ్ల్యూ (గీగావాట్) యూనిట్ల పవన శక్తిని ఉత్పత్తి చేస్తూ చైనా, యూయస్, జర్మనీల తరువాత 4వ అతి పెద్ద దేశంగా భారత్ పేరుగాంచింది. దేశంలోని దక్షిణ, పశ్చిమ మరియు ఉత్తర ప్రాంతాల్లో పవనశక్తి అధికంగా జనిస్తున్నది. 2024 వరకు 53 జిడ్యూ యూనిట్ల పవనశక్తిని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇండియా ప్రణాళికలు వేస్తున్నది. గత ఐదేళ్ళలో భారతదేశంలో పవనశక్తి ఉత్పత్తి 50 శాతం పెరగడం విశేషం. మన దేశంలో పవనశక్తి చాలా చవకగా ఉత్పత్తి అవుతున్నది. అక్టోబర్ 2019 గణాంకాల ప్రకారం తమిళనాడులో 9232 మెగావాట్లు, గుజరాత్‌లో 7204 యండబ్ల్యూ, మహారాష్ట్రలో 4794 యండబ్ల్యూ, కర్నాటకలో 4753 యండబ్ల్యూ, రాజస్థాన్‌లో 4300 యండబ్ల్యూ, ఆంధ్రప్రదేశ్‌లో 4077 యంబ్ల్యూ, యంపీలో 2520 యండబ్ల్యూ, తెలంగాణలో 128 యండబ్ల్యూ, కేరళలో 63 యండబ్ల్యూ, ఇతర రాష్ట్రాల్లో 4 యండబ్ల్యూ పవనశక్తి ఉత్పత్తి జరుగుతున్నది. దేశ పవనశక్తి ఉత్పత్తిలో దాదాపు 29 శాతం తమిళనాడులోనే ఉత్పత్తి కావడం జరుగుతున్నది. మన దేశంలో ముప్పందల్ విండ్ ఫామ్, తమిళనాడు (1,500 యండబ్ల్యూ), జైసాల్మర్ విండ్ పార్క్, తమిళనాడు (1,064 యండబ్ల్యూ), బ్రహ్మన్‌వెల్ విండ్ ఫామ్, మహారాష్ట్ర (528 యండబ్ల్యూ), దోల్‌గావ్ విండ్ ఫామ్, మహారాష్ట్ర(278 యండబ్ల్యూ), వంకుసవాడే విండ్ ఫామ్, మహారాష్ట్ర (259 యండబ్ల్యూ) అనబడే ఐదు పవన శక్తి ఉత్పత్తి కేంద్రాలు అతి ముఖ్యమైనవిగా పేర్కొనబడింది. భవిష్యత్తులో శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా మానవాళికి అందుబాటులో ఉండే తరగని సాంప్రదాయేతర పునరుత్పాదక శక్తి వనరులను సులభంగా వినియోగిస్తూ, శక్తి ఉత్పత్తి చేస్తూ, పర్యావరణ పరిరక్షణ దిశగా పయనిస్తూ, ఆరోగ్యకర సమాజాన్ని వెలుగులతో నింపుదాం. పవనశక్తి ఉత్పత్తికి గట్టి పునాదులు వేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పల్లెల రూపురేఖలు మార్చే ప్రణాళికలు ఇవే..

అమరావతి, జూన్ 14:గ్రామీణ పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన సీఎం జగన్ ఆలోచనల నుంచి వచ్చిన 'స్వచ్ఛ సంకల్పం'లో ప్రతి గ్రామసర్పంచ్ భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం సన్నాహక శంఖారావం సందర్భంగా తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి 13 జిల్లాల గ్రామ సర్పంచ్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గ్రామసీమలు పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడాలని నిత్యం సీఎం జగన్ తపిస్తూ ఉంటారని తెలిపారు. అందుకోసం ప్రత్యేక కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో ఆరోగ్యకరమైన గ్రామాలు ఉండాలనే లక్ష్యంతో పనిచేయాలన్న సీఎం సంకల్పం నుంచి జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమం ఒక ఉద్యమ రూపంలో ప్రజల్లోకి తీసుకువస్తున్నామని చెప్పారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని గ్రామాలను వ్యర్థాలు రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రారంభిస్తున్న జగనన్న స్వచ్ఛసంకల్పంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.

జూలై 8వ తేదీన దివంగత మాజీ సీఎం వైయస్ఆర్ జయంతి రోజున జగనన్న స్వచ్ఛసంకల్పంను సీఎం జగన్ ప్రారంభిస్తున్నారని మంత్రి శ్రీ పెద్దిరెడ్డి వెల్లడించారు.

ఈ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలను తీసుకురావడానికి గ్రామ సర్పంచ్‌లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్‌ల భాగస్వామ్యంతోనే పల్లెల రూపురేఖలు మారుతాయని, ప్రజాప్రతినిధులుగా మీ ఎదుగుదలకు సర్పంచ్ పదవి తొలిమెట్టు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. పట్టణాలకు ధీటుగా మీ గ్రామాలను తీర్చిదిద్దుకోవాలని, ప్రతిగ్రామం పరిశుభ్రత, పచ్చదనంతో కళకళలాడాలని కోరారు.

ఇందుకోసం పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలని, జగనన్న స్వచ్ఛసంకల్ప కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని అన్నారు. గతంలో పరిశుభ్రతా పక్షోత్సవాలు, వ్యర్థాలపై పోరులో పల్లెలు కలిసి వచ్చాయని గుర్తు చేశారు.

వ్యర్థాలపై వ్యతిరేక పోరాటం పేరుతో నిర్వహించిన కార్యక్రమం వల్ల 61,514 గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించామని, ప్రజల నుంచి 6.21 కోట్ల రూపాయలు స్వచ్ఛందంగా విరాళాలుగా వచ్చాయని తెలిపారు. మనం నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాల వల్ల గత ఏడాదితో పోలిస్తే అంటువ్యాధులు 95శాతం తగ్గాయని, ఇది ఒక జాతీయ నిర్వహించిన సర్వేలో వెల్లడైన వాస్తవం అని అన్నారు. అంతేకాదు దేశంలోనే అత్యధికంగా మన రాష్ట్రంలో 567 ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా గుర్తింపు పొందడం విశేషమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో 13,371 పంచాయతీల్లో జూలై 8న ప్రారంభమయ్యే జగనన్న స్వచ్ఛసంకల్పంను విజయవంతం చేయాలని కోరారు.

పంచాయతీలను ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, 15వ ఆర్థికసంఘం ద్వారా 1320 కోట్ల రూపాయలను గ్రామ పంచాయతీలకు అందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో 13,095 సర్పంచ్‌లకు గానూ 11,152మందికి చెక్ డ్రాయింగ్ పవర్ ఇచ్చామని అన్నారు. మిగిలిన 1943 మంది సర్పంచ్‌లకు కూడా రెండుమూడు రోజుల్లో చెక్ పవర్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

100 రోజుల జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా.. జూలై 8వ తేదీ నుంచి వంద రోజుల పాటు జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోంది. 1వ రోజు నుంచి 10వ రోజు వరకు కార్యక్రమం ప్రారంభోత్సవంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించడం. 11వ రోజు నుంచి 20వ రోజు వరకు గడప గడపకు ప్రచారం, 21వ రోజు నుంచి 30వ రోజు వరకు ఘన వ్యర్థపదార్థాల నిర్వహణపై దృష్టి పెట్టడం, 31వ రోజు నుంచి 40వ రోజు వరకు వనరుల సమీకరణ చేస్తారు.

ఇక, 41వ రోజు నుంచి 50వ రోజు వరకు : తడి, పొడి చెత్త ఇంటివద్దే వేరు చేసి ఇచ్చే విధంగా అవగాహన కల్పిస్తారు. 51వ రోజు నుంచి 60వ రోజు వరకు ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణలో భాగంగా కమ్యూనిటీ సోక్ పిట్స్ (ఇంకుడు గుంతలు) గుర్తించి నిర్మాణం చేపడతారు. 61వ రోజు నుంచి 70వ రోజు వరకు టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు ద్వారా తాగునీటి, పారిశుధ్య సమస్యలను గుర్తించి పరిష్కరిస్తారు. 71వ రోజు నుంచి 80వ రోజు వరకు గ్రామంలోని అన్ని తాగునీటి వనరులను శుభ్రపరుస్తారు. 81వ రోజు నుంచి 90వ రోజు వరకు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఇక, 91వ రోజు నుంచి 100వ రోజు వరకు గ్రామ పారిశుధ్య ప్రణాళిక తయారు చేసి గ్రామసభలో ఆమోదిస్తారు.

ఉచిత కంది విత్తనాల పంపిణీ - మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి, జూన్ 14 (నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వం నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను ప్రోత్సహిస్తున్నదని, జిల్లాలో ఉచితంగా కంది విత్తనాలను ఎస్సీ, ఎస్టీ, సన్న చిన్న కారు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు హరీష్ రావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్న కారు రైతులకు ఉచిత కంది విత్తనాల పాకెట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాకు 51 లక్షల విలువగల 554 క్వింటాళ్ల ఉచిత కంది విత్తనాలను కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం పొద్దుతిరుగుడు, పల్లీ, ఇతర నూనె గింజల ఉత్పత్తి ని ఎక్కువగా ప్రోత్సహించడానికి నిర్ణయించిందన్నారు. ఈ వానాకాలం రాష్ట్రంలో 70 లక్షల ఎకరాల్లో పత్తి ,20 లక్షల ఎకరాల్లో కంది, ఎనిమిది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి నిర్ణయించారనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా పప్పు దినుసుల కు మరింత మద్దతు ధర పెంచిందని తెలిపారు. జిల్లాలో కంది సాగు బాగుందని, సబ్సిడీపై అందరి రైతులకు నాణ్యమైన కంది విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో కంది, పత్తి సాగును ప్రోత్సహించాలని అధికారులను కోరారు. ఉచితంగా అందిస్తున్న కంది విత్తనాలను ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు, రైతులకు అందించాలని మంత్రి సూచించారు. ఇంటర్నేషనల్ మార్కెట్లో తెలంగాణ రాష్ట్ర పత్తి కి ఎక్కువగా డిమాండ్ ఉందన్నారు. ప్రభుత్వం పత్తిని ఎం.ఎస్.పి. ధర కంటే ఎక్కువ ధరకు అమ్మడానికి రైతులకు వెనులుబాటు కల్పించిందన్నారు. అంతకుముందు పాశం మైలారం కిర్బి పరిశ్రమ యాజమాన్యం, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ వారు జిల్లాకు విరాళంగా ఇచ్చిన మెడికల్ ఎక్యుప్ మెంట్ కు సంబందించిన వాహనాలను మంత్రి, ఎంపీ జెండా ఊపి ప్రారంభించారు. సంబంధిత మెడికల్ ఎక్యుప్ మెంట్ ను జిల్లా ఆసుపత్రి కి, ఏరియా ఆసుపత్రులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్, శాసన మండలి ప్రోటైం చైర్మన్ భూపాల్ రెడ్డి, శాసన మండలి సభ్యులు ఫరీదుద్దీన్, జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు చింత ప్రభాకర్, కీర్బి పరిశ్రమ ఎండీ మరియు సి ఈ ఓ డి.రాజు,డైరెక్టర్,జనరల్ మేనేజర్,అజీమ్ ప్రేమ్ జీ ప్రతినిధులు, డి ఎం అండ్ హెచ్ ఓ.గాయత్రి దేవి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరప్రదేశ్కు ఉత్తరప్రదేశ్ కు 2021-22లో జల్ జీవన్ మిషన్ కింద 10,870 కోట్ల రూపాయలను కేటాయించిన కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 14:ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరు సరఫరా కావాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ ఆశయాన్ని సాకారం చేయడానికి జల్ జీవన్ మిషన్ పథకాన్ని చేయడానికి కేంద్రం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 10,870.50 కోట్ల రూపాయలను కేటాయించింది. 2019-20లో రాష్ట్రానికి 1,206 కోట్ల రూపాయలను కేటాయించిన కేంద్రం 2020-21లో 2,571కోట్ల రూపాయలను కేటాయించింది. దీనితో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం కేటాయించిన నాలుగు రేట్లు పెరిగినట్టు అయ్యింది.

జల్ జీవన్ మిషన్ కింద గ్రామీణప్రాంతాల్లో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరు సరఫరా చేయడానికి రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఇటీవల తనను కలసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రికి కేంద్ర జలశక్తిశాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి ప్రకటించిన విధంగా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికి 2024నాటికి కొళాయి ద్వారా రక్షిత మంచి నీరు సరఫరా చేస్తామని కేంద్ర మంత్రికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఉత్తర ప్రదేశ్‌లో 97 వేల గ్రామాల్లో 2.63 కోట్ల కుటుంబాలు ఉన్నాయి, వీటిలో ఇప్పుడు 30.04 లక్షల (11.3%) కుటుంబాలు తమ ఇళ్లకు పంపు నీటి సరఫరా కలిగి ఉన్నారు. జల్ జీవన్ మిషన్ ప్రారంభించటానికి ముందు 5.16 లక్షల (1.96%) గృహాలకు మాత్రమే కొళాయి ద్వారా నీరు సరఫరా అయ్యేది. గత 21 నెలల్లో జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రం 24.89 లక్షల (9.45%) గృహాలకు కొళాయి కనెక్షన్లను అందించింది. అయినప్పటికీ, ఉత్తర ప్రదేశ్‌లో కొళాయి ద్వారా నీటి సరఫరా లేకుండా ఇప్పటికీ సుమారు 2.33 కోట్ల గృహాలు ఉన్నాయి.

2020-21లో యుపికి కేటాయింపులను రూ .2,571 కోట్లకు పెంచారు. ప్రారంభ బ్యాలెన్స్‌తో రూ. 777 కోట్లతో ,కేంద్ర నిధులుగామొత్తం 3,348 కోట్ల రూపాయలురాష్ట్రానికి అందుబాటులో ఉంటాయి. వీటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం 2,053 కోట్ల రూపాయలను ఖర్చు చేయడానికి అవకాశం ఉంది.

జల్ జీవన్ మిషన్ అమలును వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, మిగిలిన మూడింట ఒక వంతు గృహాలకు(78 లక్షల గ్రామీణ కుటుంబాలు) కుళాయి ద్వారా నీటి సరఫరాను చేయాలని కేంద్ర మంత్రి జల్ శక్తి శ్రీ గజేంద్ర సింగ్ షేఖావత్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు. ఈ ఏడాది 60 వేలకు పైగా గ్రామాల్లో నీటి సరఫరా ప్రాజెక్టులు / పథకాల పనులు ప్రారంభించాలని ఆయన రాష్ట్రానికి సూచించారు.

బుందేల్‌ఖండ్ మరియు వింధ్యచల్‌లో పైపుల నీటి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, ముఖ్యమంత్రి స్థాయిలో వాటి అమలుపై సమీక్షించాలని తన లేఖలో కేంద్ర మంత్రి జల్ శక్తి శ్రీ గజేంద్ర సింగ్ శేఖవత్ కోరారు. బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు (7 జిల్లాలు ఝాన్సీ , మహోబా, లలిత్‌పూర్, జలాన్, హమీర్‌పూర్, బండా మరియు చిత్రకూట్) పైపుల నీటి సరఫరా పథకానికి 2019 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వింధ్యచల్ ప్రాంతంలోని మిర్జాపూర్ మరియు సోన్‌భద్ర జిల్లాలకు గ్రామీణ తాగునీటి సరఫరా ప్రాజెక్టుల పనులకు ప్రధాని 2020 నవంబర్‌లో ప్రధాని శంఖుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంతంలోని 6,742 గ్రామాల్లో నివసిస్తున్న 17.48 లక్షల గృహాలకు, 1.05 కోట్ల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ. 466 కోట్లతో పాటు కేంద్ర కేటాయింపులతో 2021-22లో రూ. 10,870 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వంకి అందుబాటులో ఉంటాయి. 2021-22లో రాష్ట్ర వాటా, రూ. 1,263 కోట్లు మిగులుతో 2019-20, 2020-21లో రాష్ట్రంలో జెజెఎం అమలుకు అందుబాటులో ఉన్న మొత్తం హామీ నిధి సుమారు రూ. 23,937 కోట్ల వరకు ఉంటాయి.

2021-22లో 15వ ఆర్థిక సంఘం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి గ్రామీణ స్థానిక సంస్థలు/ పంచాయతీరాజ్ సంస్థల్లో నీటి సరఫరా పారిశుధ్య కార్యక్రమాల కోసం 4,324 కోట్ల రూపాయలను కేటాయించింది. 2025-26వరకు ఈ కార్యక్రమాల కోసం 22,808 కోట్ల రూపాయల కేటాయింపులు లభిస్తాయి. ఉత్తర ప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ భారీ పెట్టుబడి ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టి కల్పిస్తుంది . ఇది గ్రామాల్లో నూతన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

నీటి నాణ్యత ప్రభావిత నివాసాలు, ఎస్సీ / ఎస్టీ మెజారిటీ గ్రామాలు, సాగి గ్రామాలు, ఆశాజనక జెఇ / ఎఇఎస్ ప్రభావిత జిల్లాలకు జల్ జీవన్ మిషన్ లో ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. దీనితో ఈ తరగతిలోకి వచ్చే గ్రామాలు / ప్రాంతాలలోని అన్ని గృహాలకు 2021-22 చివరి నాటికి కుళాయి ద్వారా నీరు అందించాలి. రాష్ట్రంలో 53 ప్రాంతాల్లో ఫ్లోరైడ్,124 ఆర్సెనిక్రుభావం ఉందని గుర్తించారు. వారిలో ఎక్కువ మందికి రోజుకు 8-10 లీటర్ల చొప్పున నీటి శుద్ధి కర్మాగారాలు (సిడబ్ల్యుపిపి) ద్వారా సురక్షితమైన నీటిని అందిస్తున్నారు. ఈ సంవత్సరంలో రోజుకు 55 లీటర్ల తలసరి చొప్పున ఈ ప్రాంతాల్లో నివసిస్తున్న 2.5 లక్షల మందికి సురక్షితమైన పంపు నీటి సరఫరా జరిగేలా చూడాలని రాష్ట్రానికి కేంద్రం సూచించింది.

తగినంత భూగర్భ జలాలు అందుబాటులో ఉన్న ఇండో-గాంగెటిక్ బెల్ట్‌లో ప్రతి ఇంటికి గొట్టపు బావులు , ఓవర్‌హెడ్ ట్యాంక్ మరియు పైపుల నీటి కనెక్షన్‌లతో గ్రామానికి మొత్తంగా నీటి సరఫరా పథకాలను రూపొందించి ఈ సంవత్సరంలోనే పూర్తి చేయవచ్చునని కేంద్రం సూచించింది.

పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు సురక్షితమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 100 రోజుల ప్రచారాన్ని ప్రకటించారు, దీనిని 2020 అక్టోబర్ 2 న కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షేఖావత్ మరియు రాష్ట్ర మంత్రి శ్రీ రత్తన్ లాల్ కటారియా ప్రారంభించారు. దీనిని వేగంతో అమలుచేసిన రాష్ట్రం 98,699 (80%) గ్రామీణ పాఠశాలలు, 45,807 (23%) అంగన్‌వాడీ కేంద్రాలకు పంపు నీటి సరఫరాను అందించింది. మెరుగైన ఆరోగ్యం మరియు పిల్లల జీవన ప్రమాణాల కోసం అన్ని పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో సురక్షితమైన పంపు నీటి సరఫరా ఉండేలా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని కోరింది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 'సబ్కాసాత్, సబ్కా వికాస్ మరియు సబ్కా విశ్వస్' లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి పంపు నీటి సరఫరా జరిగేలా చూడాలన్న లక్ష్యంతో అమలు జరుగుతున్న జల్ జీవన్ మిషన్ ఈ సూత్రానికి ఉత్తమ ఉదాహరణలలో ఒకటిగా ఉంటుంది. దిగువ నుంచి పైకి అమలు జరిగే ఈ పథకంలో ప్రజలు కీలక పాత్ర పోషిస్తారు . వారు అందుబాటులో ఉన్న నీటి వనరులనుగుర్తించి గ్రామంలోని అవసరాన్ని బట్టి, ప్రజారోగ్య ఇంజనీర్ల సాంకేతిక సహకారంతో ప్రణాళికను సిద్ధం చేస్తారు. ఈ ప్రణాళికను గ్రామసభలో చర్చించి ఆమోదం పొందవలసి ఉంటుంది. దీనితో, ప్రతి గ్రామంలో గ్రామాలలో నీటి సరఫరా వ్యవస్థల ప్రణాళిక, అమలు, నిర్వహణలో చురుకైన పాత్ర పోషించడానికి గ్రామ నీటి పారిశుధ్య కమిటీలు (విడబ్ల్యుఎస్సి) ఏర్పాటు కావలసి ఉంటుంది. 15 ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు గ్రామాల్లో నీటి సరఫరా పారిశుధ్య కమిటీలను పటిష్టం చేసి, కార్యక్రమాలను అమలు చేయడానికి స్వచ్ఛంధ సంస్థల సహకారాన్ని తీసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించడానికి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ లోని 97,455 గ్రామాలలో కేవలం 18,142 గ్రామాలకు మాత్రమే కొళాయి ద్వారా నీరు సరఫరా అవుతోంది. 6,491 గ్రామాల్లో పనులు వివిధ దశల్లో వున్నాయి. పైపుల ద్వారా నీరు సరఫరా చేయడానికి 8,661 గ్రామాల్లో పనులను చేపట్టవలసి ఉన్నందున ఈ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. పైపుల ద్వారా నీరు సరఫరా అవుతున్న గ్రామాల్లో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రికి ఆయన సూచించారు. ఉత్తరప్రదేశ్ లో 87,974 గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించవలసి వుంది.

నీటి నాణ్యతను పరిశీలన, నిర్వహణా కార్యక్రమాలను చేపట్టే అంశానికి ప్రాధాన్యత ఇస్తూ దీనికోసం ప్రతి గ్రామంలో అయిదుగురు మహిళలకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. వీరు నీటి వనరులను ఫీల్డ్ టెస్ట్ కిట్స్ (ఎఫ్‌టికె) ను ఉపయోగిస్తూ స్వతంత్రంగా పరీక్షలు నిర్వహించవలసి ఉంటుంది. నీటి నాణ్యత పరిశోధనా సంస్థల స్థాయిని పెంచి వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడానికి చర్యలను అమలు చేయవలసి ఉంటుంది. రాష్ట్రంలో వున్న 89 పరిశోధనాశాలల్లో కేవలం ఒకదానికి మాత్రమే ఎన్ఏబిఎల్ గుర్తింపు వుంది. జిల్లా స్థాయిలో 75 పరిశోధనాశాలలకు ఈ ఏడాది ఎన్ఏబిఎల్ గుర్తింపు పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ సహకారంతో జల్ జీవన్ మిషన్ నిర్వహిస్తున్న గ్రాండ్ టెక్నాలజీ ఛాలెంజ్‌లో భాగంగా బాగ్‌పట్ జిల్లాలోని 10 గ్రామాల్లో సేవకు ప్రాధాన్యత ఇస్తూ 'ఆన్‌లైన్ కొలత, పర్యవేక్షణ వ్యవస్థ ను ప్రారంభించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. గ్రామంలో నీటి సరఫరా దెబ్బతిన్నప్పుడు 'ఆన్‌లైన్ వ్యవస్థ' హెచ్చరికలను జారీ చేస్తుంది. దీనితో సకాలంలో దిద్దుబాటు చర్యల అమలు చేయడానికి అవకాశం కలుగుతుంది. గ్రామాల్లో వీటిని ఈ నెలలో నెలకొల్పుతారు.

రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని అమలు చేయడానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించడానికి జాతీయ జల్ జీవన్ మిషన్ యునైటెడ్ నేషన్స్ ఫర్ ప్రాజెక్ట్ సర్వీసెస్ ను ఎంపిక చేసింది. ప్రజలను సమీకరించే అంశంలో యునైటెడ్ నేషన్స్ ఫర్ ప్రాజెక్ట్ సర్వీసెస్ సహకరిస్తుంది. గ్రామాల్లో అమలు చేసే కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, అమలు తదితర అంశాల్లో యునైటెడ్ నేషన్స్ ఫర్ ప్రాజెక్ట్ సర్వీసెస్ తన సహకారాన్ని అందిస్తుంది. ఉత్తరప్రదేశ్ లోని 11 జిల్లాలలోని(బుందేల్‌ఖండ్ ప్ర